శుక్రవారం 5 జూలై 2024

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లు

ఐదేళ్లు ఆటవిక పాలన సాగించిన జగన్
నేడు టీడీపీపై విమర్శలు
సిగ్గుచేటన్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి
7

పిన్నెల్లిని జైలులో కలవడంలో
జగన్ ఆంతర్యమేమిటి?
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు పిన్నమ్మగారి శ్రీనివాసరెడ్డి
4

ఫైళ్లు దగ్ధం చేసినంత మాత్రాన
దొంగలు తప్పించుకోలేరు: జవహర్
7



# ఏపీని ఆదుకోండి

ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు వినతి

- పలు అంశాలపై అరగంట పాటు చర్చలు
- గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం కుదేలు
- కేంద్రప్రభుత్వ ఆర్థిక సాయం కీలకం
- బడ్జెట్‌లో నిధులు కేటాయించండి
- పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ
- ఢిల్లీలో రోజంతా సీఎం చంద్రబాబు బిజీబిజీ

2

జగన్‌రెడ్డి ఆరోపణలకు దీటుగా బదులిచ్చిన మంత్రి లోకేష్ 4లో

మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి లోకేష్ 3లో

## మేనమామగా ఉంటానంటూ
# చిన్నారుల నోళ్లుకొట్టిన జగన్!

- గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు రూ.178.5 కోట్ల బకాయిలు
- పలు పాఠశాలల్లో గుడ్ల సరఫరా నిలిపివేత
- మంత్రి లోకేష్ సమీక్షలో వెల్లడైన విస్తుగొలిపే వాస్తవాలు

3



## పరిశ్రమల అనుసంధానంతో ఉపాధి అవకాశాలను మెరుగుపర్చండి

- స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష

3

## పొలిటికల్ పెన్‌కౌంటర్



పిన్నెల్లిపై అక్రమ కేసులు పెట్టారు. హత్యానేరం మోపారు. కారంపూడి సీఐని పిన్నెల్లి కనీసం చూసిన దాఖలాలు కూడా లేవు. దాడుల రాజకీయాలు మంచివి కాదు. దగ్గరుండి దాడులను పోత్సహించడం దుర్మార్గం. ఇలాంటివి వెంటనే ఆపకపోతే ఊరుకోం.

జైలుముందు జగను చెప్పె
నీతి'బీర హరికథ!
పిన్నెల్లిని పొగుడుతుంటె
భలే ఫన్ను పుట్టె కద!

మాచర్లకు నాల్గుసార్లు
ఎమ్మెల్యే అయ్యెనంట -
ప్రజల ప్రేమకింతకంటె..
ప్రాతిపదిక ఉండదంట!

మరచినావ జలగన్నా
ఆటవికపు తమరాజ్యం!
నీతులెన్ని వల్లించిన
నమ్మరుగా రాష్ట్రజనం!!

ఫ్యానుగాళ్ల అక్రమాలు
చెరిపేస్తే చెరుగునా!
ఐదుకోట్ల ఆంధ్రులపై
దాష్టీకం దాగునా!!

-మహాదేవ

## గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు
# 'టాస్క్‌ఫోర్స్'



- త్వరలోనే ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్
- గంజాయి సాగు వెనుక మూలవిరాట్‌లను గుర్తించి చర్యలు
- సబ్ కమిటీ సమావేశం అనంతరం హోం మంత్రి అనిత వెల్లడి

4

పిన్నెల్లికి జగన్ వంత పాడడం సిగ్గుచేటు: డోలా
10

రైతుల బకాయిల చెల్లింపునకు
రూ.1000 కోట్లు విడుదల: మంత్రి నాదెండ్ల
9

ఏపీలో పెట్టుబడులకు ముందుకొచ్చిన
ఎం042 సంస్థ
- సంస్థ ప్రతినిధులతో మంత్రి సత్యకుమార్ సమావేశం
9

కేంద్ర కేబినెట్ కమిటీల్లో టీడీపీకి ప్రాధాన్యం
- రెండింట్లో మంత్రి రామ్మోహన్ నాయుడికి చోటు
4

## విజయవాడ తూర్పు బైపాస్‌కి
# త్వరలోనే టెండర్లు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడి
- నగరంలో మరో ఫ్లైఓవర్‌కి గ్రీన్ సిగ్నల్
- పశ్చిమ బైపాస్ పనులు ఆరునెలల్లో పూర్తి

9

## దస్త్రాల దహనంపై
# విచారణకు ఆదేశం

ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ బాలాజీ, ఎస్పీ నయీం అస్మీ

10లో

## అమరావతిలో క్యాంపస్ ఏర్పాటుకు
# ముందుకొచ్చిన ఎక్స్ఎల్ఆర్ఐ సంస్థ

10లో

## ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో
# యువతకు ఉపాధి

- శిక్షణ ఇచ్చి.. అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక వేదిక
- శిక్షణ తీసుకుని విదేశాలకు వెళ్తున్న పలువురు టీచర్లు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ

8

## విశ్వవిజేతల విజయయాత్ర

ముంబై మెరైన్ డ్రైవ్‌లో జనసంద్రం



16

చైతన్యరథం

# ఏపీని ఆదుకోండి

## ప్రధాని మోదీకి సీఎం చంద్రబాబు వినతి

- పలు అంశాలపై అరగంట పాటు చర్చలు
- గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం కుదేలు
- కేంద్రప్రభుత్వ ఆర్థిక సాయం కీలకం
- బడ్జెట్‌లో నిధులు కేటాయించండి
- పలువురు కేంద్రమంత్రులతోనూ భేటీ
- ఢిల్లీలో రోజంతా సీఎం చంద్రబాబు బిజీబిజీ



ఢిల్లీ: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం దేశ రాజధాని ఢిల్లీలో బిజీబిజీగా గడిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహా పలువురు కేంద్ర మంత్రులతో సమావేశమయ్యారు. ఈ నెల చివరి వారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనున్న వేళ రాష్ట్ర అవసరాలను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్, హోంమంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, విద్యుత్‌శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో కూడా చంద్రబాబు భేటీ అయ్యారు.

కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం కోరడమే అజెండాగా ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు.. ప్రధాని నరేంద్ర మోదీతో అరగంట పాటు జరిగిన సమావేశంలో రాష్ట్రానికి ఆర్థికసాయం సహా రాష్ట్ర పునర్‌నిర్మాణానికి అవసరమైన సహకారంపై చర్చించారు.

గత ప్రభుత్వ విధ్వంసంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రధానమంత్రికి నివేదించారు. కష్టాల్లో ఉన్న రాష్ట్రానికి ఆర్థికసాయం కోరారు.మౌలిక వసతుల కల్పన, అమరావతి నిర్మాణం, పోలవరం పూర్తిచేయడానికి తోడ్పాటు అందించాలన్నారు. అనంతపురం - అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం, కీలక రహదారుల మరమ్మతులు, పట్టణ, గ్రామీణ పేదల ఇళ్లు, జల్‌జీవన్ మిషన్ కింద ఇంటింటికీ తాగునీటి సరఫరా వంటి ముఖ్యమైన అంశాలపై కేంద్ర సహకారానికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రధానమంత్రి ముందుంచి, సాయం చేయాలని చంద్రబాబు కోరారు.

ప్రధానితో సమావేశానికి ముందు కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. చంద్రబాబు సహా కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు పయ్యావుల కేశవ్, బీసీ జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర ఎంపీలు, సీఎస్ నీరభ్ కుమార్ ప్రసాద్, ఇతర ఉన్నతాధికారులకు పీయూష్ గోయల్ అల్పాహార విందు ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి అవసరమైన సహకారంపై పీయూష్‌తో చర్చించారు.

### హైదరాబాద్-అమరావతి హైవేపై గడ్కరీతో చర్చ

ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో సమావేశం తర్వాత కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు హైవేల నిర్మాణంపై చర్చించారు. అనంతపురం- అమరావతి, హైదరాబాద్-అమరావతి హైవేల నిర్మాణం త్వరితగతిన సాకారమయ్యేలా చర్యలుతీసుకోవాలని కేంద్రమంత్రిని కోరారు. చంద్రబాబుతో భేటీపై నితిన్ గడ్కరీ సోషల్ మీడియా వేదికగా అప్ డేట్ ఇచ్చారు.ఢిల్లీలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతోనూ, ఉన్నతాధికారులతో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో నిర్మాణంలో ఉన్న జాతీయరహదారుల పనులపురోగతిపై సమీక్షించానని గడ్కరీ వెల్లడించారు.

ఇదే విషయాన్ని చంద్రబాబు కూడా ఎక్స్ ద్వారా వెల్లడించారు. ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కలిసి జాతీయ రహదారుల ప్రాజెక్టులపై చర్చించానని తెలిపారు. అందరం కలిసి సమష్టిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకెళతామన్న నమ్మకం నాకుంది అంటూ చంద్రబాబు కేంద్రమంత్రి గడ్కరీ ట్వీట్‌ను రీపోస్ట్ చేశారు.

### ఎంపీ అప్పలనాయుడిని అభినందించిన చంద్రబాబు

విజయనగరం కలిశెట్టి ఎంపీ అప్పలనాయుడిని చంద్రబాబు అభినందించారు. లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణానికి పార్లమెంటుకు సైకిల్‌పై అప్పలనాయుడు వెళ్లారు. నితిన్ గడ్కరీని కలిసి బయటికొచ్చాక చంద్రబాబుకు మంత్రులు ఈ విషయం చెప్పారు. అప్పలనాయుడిని పిలిచి చంద్రబాబు అభినందించారు. సమయస్ఫూర్తితో వ్యవహరించారని ఎంపీతో సీఎం అన్నారు.

### చంద్రబాబుతో భేటీ సంతోషం కలిగించింది: కేంద్ర మంత్రి ఖట్టర్

ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌ను కూడా కలిశారు. దీనిపై ఖట్టర్ ఎక్స్‌లో స్పందించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యానని,ఈ సమావేశం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఖట్టర్ పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీ సర్వతోముఖాభివృద్ధికి ఏ విధంగా సహాయ, సహకారాలు అందించనుందో ఈ సమావేశంలో చర్చించినట్లు ఖట్టర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిజమైన సామర్థ్యాన్ని వెలికితీసేలా, రాష్ట్ర అభివృద్ధి శకానికి నాంది పలికేలా ఎన్డీయే సర్కారు ఏం చేయగలదో చంద్రబాబుకు వివరించామని వెల్లడించారు.

### క్రీడాకారుల కోసం సమయం కేటాయింపు

ఢిల్లీ పర్యటనలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస భేటీలతో తీరిక లేనప్పటికీ, క్రీడాకారుల కోసం సమయం కేటాయించారు. సీఎం చంద్రబాబును ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, మరికొందరు క్రీడాకారిణులు ఢిల్లీలో కలిశారు. చంద్రబాబుకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు అందించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు బ్యాడ్మింటన్ క్రీడ తీరుతెన్నుల గురించి తెలుసుకున్నారు. క్రీడలకు తాము ప్రోత్సాహం అందిస్తామని చెప్పారు. మెరుగైన క్రీడా విధానాలతో ప్రతిభావంతులను తెరపైకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా పాల్గొన్నారు.







చైతన్యరథం



# అల్లూరికి సీఎం చంద్రబాబు నివాళి

అమరావతి: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురువారం ఘనంగా నివాళులర్పించారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకున్నారు. చంద్రబాబుతో పాటు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు కూడా అల్లూరికి నివాళులర్పించారు.

అంతకు ముందు ఎక్స్ వేదికగా స్వాతంత్ర్య సంగ్రామంలో అల్లూరి పాత్రను చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మహోజ్వల శక్తిగా వెలుగొందిన అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడన్నారు. గిరిజన, తాడిత పీడిత ప్రజలను స్వాతంత్ర్య సంగ్రామానికి సమాయత్తం చేసిన ఆ మహనీయుడి స్ఫూర్తితో మనం పురోగమించాల్సిన అవసరం ఇప్పటికీ ఉందన్నారు. సమసమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శప్రాయమన్నారు.

### తృణప్రాయంగా ప్రాణాలు త్యాగం చేశారు: లోకేష్

అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. తెలుగు వీర లేవరా.. దీక్షబూని సాగరా.. దేశమాత స్వేచ్ఛ కోరి తిరుగుబాటు చేయరా.. అని పిలుపునిచ్చి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని కొనియాడారు.

### పరిశ్రమల అనుసంధానంతో

# ఉపాధి అవకాశాలను మెరుగుపర్చండి

- విదేశాల్లో ఉద్యోగావకాశాలకు కేరళ విధానాలపై అధ్యయనం
- స్కిల్ డెవలప్‌మెంట్ అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు పరిశ్రమలతో కలిసి పనిచేయాలని అధికారులను మానవ వనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ గురువారం సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలోని ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను పరిశ్రమలతో అనుసంధానించి ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ ఆదేశించారు.

ప్రతి ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీని స్థానికంగా ఉన్న దేశీయ, విదేశీ కంపెనీలతో అనుసంధానించి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు ప్రణాళికలు తయారుచేయాలని సూచించారు. ఇందులో భాగంగా అమరావతిలో నేషనల్ అకాడమీ ఆఫ్‌కన్‌స్ట్రక్షన్(న్యాక్) సెంటర్, మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యూయలరీ ట్రైనింగ్ సెంటర్ నెలకొల్పేందుకు సర్వే నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు విభాగాల వారీగా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఇందుకు ప్రతి అధికారి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరారు. విదేశాల్లో ఉపాధి కల్పనపై కేరళ అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షలో స్కిల్ డెవలప్‌మెంట్ అండ్ ట్రైనింగ్ సెక్రటరీ సౌరభ్ గౌర్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎండీ రాజబాబు, ఎంప్లాయ్‌మెంట్ అండ్ ట్రైనింగ్ డైరక్టర్ నవ్య, సీడ్ యాప్ సీఈవో శ్రీనివాసులు, న్యాక్ ఏడీజీ దినేష్, ఓమ్ క్యాప్ జీఎం క్రాంతికుమారి, తదితరులు పాల్గొన్నారు.

## మేనమామగా ఉంటానంటూ

# చిన్నారుల నోళ్లుకొట్టిన జగన్!

- గుడ్లు, చిక్కీల కాంట్రాక్టర్లకు రూ.178.5 కోట్ల బకాయిలు
- బకాయిలు చెల్లించకపోవడంతో పలు పాఠశాలల్లో గుడ్ల సరఫరా నిలిపివేత
- మంత్రి లోకేష్ సమీక్షలో వెల్లడైన విస్తుగొలిపే వాస్తవాలు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్ చెప్పేమాటలకు, చేసే పనులకు పొంతన ఉండదని మరోమారు తేటతెల్లమైంది. చిన్నారులకు మేనమామలా ఉండి వారి యోగక్షేమాలు చూసుకుంటానని చెప్పిన నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డి వాస్తవానికి విద్యార్థులు,చిన్నారులకు తీరని ద్రోహం చేశారు. మధ్యాహ్నభోజన పథకం అమలుపై సంబంధిత అధికారులతో గురువారం సెక్రటేరియట్‌లో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేష్ నిర్వహించిన సమీక్షలో చేదు నిజాలు వెల్లడయ్యాయి. గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ఇవ్వాల్సిన గుడ్లను ఇవ్వడం లేదని మంత్రి దృష్టికి వచ్చింది. వెంటనే స్పందించిన లోకేష్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేతకు గత ప్రభుత్వ నిర్వాకమే కారణమని స్పష్టమైంది. రాష్ట్రవ్యాప్తంగా గుడ్ల కాంట్రాక్టర్లకు గత డిసెంబర్ నుంచి 112.5 కోట్ల రూపాయలు, చిక్కీల కాంట్రాక్టర్లకు గత ఏడాది ఆగస్టు నుంచి రూ.66 కోట్ల మేర జగన్ ప్రభుత్వం బకాయిలు పెట్టి వెళ్లిపోయింది. భారీగా బిల్లులు బకాయి పడటంతో గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని పలు పాఠశాలలకు గుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ గుడ్ల సరఫరా నిలిపివేశారు. వాస్తవం ఇలా ఉంటే టీడీపీ ప్రభుత్వం వచ్చాక విద్యార్థులకు గుడ్ల పంపిణీ నిలిపివేశారంటూ వైసీపీకి చెందిన నీలిమీడియా తప్పుడు ప్రచారం మొదలెట్టింది. విషయం తెలుసుకున్న మంత్రి నారా లోకేష్...దీనిపై సమీక్ష నిర్వహించి, గుడ్లు,చిక్కీలకు గత ప్రభుత్వం భారీగా బకాయిలు పెట్టి వెళ్లడంపై విస్మయం వ్యక్తంచేశారు. చిన్నారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా గుడ్లు, చిక్కీలను పంపిణీ చేయాలని, గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిన బకాయిలను అతిత్వరలో చెల్లిస్తామని భరోసా ఇచ్చారు. గుడ్లు సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లంతా మధ్యాహ్న భోజన పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ సమీక్షలో పాఠశాల విద్య కార్యదర్శి కోన శశిధర్, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఇదిలావుండగా...ఇటీవలవిద్యాశాఖపై మంత్రి లోకేష్ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో గత ప్రభుత్వం విద్యాదీవెన, వసతిదీవెన పథకాల కింద రూ.3,480 కోట్లు బకాయిలు పెట్టడంతో వారి సర్టిఫికెట్లు వివిధ విద్యాసంస్థల్లో నిలిచిపోయిన విషయం బట్టబయలైంది. మేనమామలా చూసుకోవడమంటే విద్యార్థులు, చిన్నారులను అవస్థల పాలుజేయడమా అని మంత్రి లోకేష్ అభిప్రాయపడ్డారు.

# మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న మంత్రి లోకేష్



దుగ్గిరాల(చైతన్యరథం):దుగ్గిరాల మండలం కంఠంరాజు కొండూరు గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారిని గురువారం రాష్ట్ర విద్య, ఐటీ,కమ్యూనికేషన్ల శాఖల మంత్రి నారా లోకేష్ దర్శించుకున్నారు. అమ్మవారికి సారె సమర్పించి ప్రత్యేక పూజాకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటాన్ని అందించారు. వేద పండితులు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం మహంకాళి అమ్మవారికి నూతనంగా నిర్మిస్తున్న దేవాలయాన్ని పరిశీలించి, పనులు జరుగుతున్న తీరు గురించి ధర్మకర్తలను, అధికారులను అడిగి లోకేష్ తెలుసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి శ్రీ మహంకాళి అమ్మవారిని దర్శించుకోవడానికి పెద్దఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో ఆలయ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని లోకేష్ నిర్ణయించుకున్నారు.

భక్తుల సౌకర్యం కోసం మెరుగైన రోడ్లు, పార్కింగ్ సౌకర్యం, పారిశుధ్యం, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసి దేవాలయ పరిసర ప్రాంతాలను అభివృద్ధి చెయ్యడానికి ప్రణాళిక సిద్ధం చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఆ తరవాత చుట్టు పక్కల గ్రామాల నుండి తనని కలవడానికి వచ్చిన ప్రజలను కలిసి వారి నుండి వినతులు స్వీకరించారు, అందరినీ ఆప్యాయంగా పలక రించి ఫోటోలు దిగారు.







చైతన్యరథం

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు 'టాస్క్‌ఫోర్స్'

- త్వరలోనే ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్
- గంజాయి సాగు వెనుక మూలవిరాట్‌లను గుర్తించి చర్యలు
- గంజాయి దుష్ప్రభావాలపై పాఠశాల దశనుంచే విద్యార్థులకు అవగాహన సదస్సులు
- సబ్ కమిటీ సమావేశం అనంతరం హెూం మంత్రి అనిత వెల్లడి

అమరావతి (చైతన్యరథం): గంజాయి, ఇతర మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రత్యేకంగా యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత చెప్పారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు ఏర్పాటైన మంత్రుల సబ్‌కమిటీ తొలి సమావేశం గురువారం రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్ర హెూం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన ఏర్పాటైన ఈ మంత్రివర్గ ఉప సంఘంలో రాష్ట్ర మానవవనరుల అభివృద్ధి, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖల మంత్రి సత్యకుమార్‌యాదవ్, రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి సభ్యులుగా ఉన్నారు. రాష్ట్రంలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నియంత్రణకు తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలపై ఈ సబ్ కమిటీ తొలి సమావేశంలో చర్చించింది. అనంతరం మీడియా సమావేశం నిర్వహించి సబ్ కమిటీ తీసుకున్న నిర్ణయాలను మంత్రులు అనిత, సంధ్యారాణి వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి నిశ్చయించారని తెలిపారు. అందుకు అనుగుణంగా నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం కృషి చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు.




యువత మాదక ద్రవ్యాలకు బానిసైతే వారి భవిష్యత్తుకు, కుటుంబాలకు కూడా తీరని నష్టం జరుగుతుందని చెప్పారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణాను నియంత్రించేందుకు యాంటీ నార్కోటిక్ టాస్క్‌ఫోర్స్ ను నియమించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి అనిత పేర్కొన్నారు. త్వరలోనే ఒక ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్‌ను కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

గంజాయి పంటను ధ్వంసం చేయడానికి గత రెండు సంవత్సరాలుగా అధికారులకు గత ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని హెూం మంత్రి అనిత చెప్పారు. గంజాయి సాగుకు పెట్టుబడి పెడుతున్న, రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మత్తు పదార్థాల అలవాటును నియంత్రించే డి-అడిక్షన్ కేంద్రాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పాఠశాల దశ నుంచే విద్యార్థులకు గంజాయి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

రాష్ట్రంలో ఈ కేసుల్లో ఖైదీలుగా శిక్షలు అనుభవిస్తున్నవారిలో అత్యధికం మైనర్లే ఉండటం బాధాకరమని హెూంమంత్రి అనిత అన్నారు. గంజాయి సాగుకు పెట్టుబడులు ఎవరు పెడుతున్నారు, బెయిల్ మీద బయటకు వచ్చిన వారు ఏం చేస్తున్నారనే దానిపై నిఘా ఏర్పాటు చేస్తామని తెలిపారు. ముందుగా వంద రోజులలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటుకు కృషి చేస్తామని, గంజాయి సాగుపై సమాచారం ఇచ్చినవారికి ప్రభుత్వం తరఫున తగిన బహుమతులు కూడా అందించనున్నట్లు మంత్రి అనిత పేర్కొన్నారు.

### అవగాహన సదస్సులు: మంత్రి సంధ్యారాణి

గంజాయి నిర్మూలన దీర్ఘకాల ప్రక్రియ - నియంత్రణ అత్యంత అవసరం అని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో గంజాయి సాగు, వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను గిరిజనులకు అర్థం అయ్యేలా అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రభుత్వం ఇచ్చిన ఆ భూముల్లో కాఫీ, అల్లం, చింత పండు, పసుపు వంటి పంటలను మాత్రమే సాగు చేయాలని మంత్రి సంధ్యారాణి అన్నారు. ప్రలోభాలకు గురైన గిరిజనులు గంజాయి సాగు చేయడానికి గత ప్రభుత్వం ఐటీడీఏలను నిర్వీర్యం చేయడం కూడా ఒక కారణమని మంత్రి పేర్కొన్నారు. గిరిజనులు వారి పిల్లలను మంచి పౌరులుగా తయారు చేసేందుకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. తల్లి దండ్రులు పిల్లలకు మంచి విద్యా బుద్ధులు నేర్పించాలని గిరిజన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పిల్లలు గంజాయి బారినపడి ఉంటే ఎటువంటి భయం లేకుండా సంబంధిత అధికారులకు తెలియజేస్తే వారి వివరాలు గోప్యంగా ఉంచి, తగు సహాయాన్ని అందిస్తామని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

## ఈ ప్రశ్నలకు బదులివ్వు..
## జగన్‌రెడ్డికి మంత్రి లోకేష్ సవాల్

అమరావతి(చైతన్యరథం): ఈవీఎం ధ్వంసం, హత్యా యత్నం కేసుల్లో నిందితుడైన మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో నెల్లూరు జైలులో ములాఖత్ అయిన పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌రెడ్డి కూటమి ప్రభు త్వంపై చేసిన ఆరోపణలకు విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ దీటుగా బదులిచ్చారు. తాను అడిగే ప్రశ్నలకు బదులివ్వాలని డిమాండ్ చేశారు. డాక్టర్ సుధాకర్ ను చంపింది ఎవరు? ప్రజావేదికను కూల్చింది ఎవరు? బీసీ బిడ్డ అమర్నాథ్ గౌడ్‌ని చంపింది ఎవరు? ప్రతిపక్ష నేత ఇంటిపై దాడి చేసింది ఎవరు? అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి చంపింది ఎవరు? టీడీపీ కార్యకర్త చంద్రయ్యని చంపింది ఎవరు? రూ.25 లక్షలు ఖర్చు చేసి హెలికాప్టర్‌లో వెళ్లిమరీ ఈవీఎం పగలగొట్టిన వ్యక్తి ని ఓదార్చిన పెత్తందారు సమాధానం చెప్పాలని లోకేష్ సవాల్ విసిరారు.

## కేంద్ర కేబినెట్ కమిటీల్లో టీడీపీకి ప్రాధాన్యం

- రెండు కమిటీల్లో మంత్రి రామ్మోహన్ నాయుడికి చోటు

ఢిల్లీ: కేంద్రంలో మూడోసారి అధికార బాధ్యతలు చేపట్టిన నరేంద్ర మోదీ సర్కారు.. మూడు వారాల తర్వాత కేబినెట్ కమిటీలను ఏర్పాటు చేసింది. దేశ భద్రత, పార్లమెంట్ వ్యవహారాలు సహా పలు కీలక కమిటీలను ప్రకటించింది. ఈ కమిటీలలో ఎన్డీఏ కూటమిలోని టీడీపీకి ప్రాధాన్యం దక్కింది. టీడీపీతో పాటు జేడీయూ, ఎల్జేపీ సహా ఇతరత్రా చిన్న పార్టీలకు కూడా బీజేపీ తగిన ప్రాధాన్యత కల్పించింది. దేశ భద్రత, రక్షణ శాఖ కొనుగోలు వ్యవహారాలు చూసే అత్యున్నత కమిటీలో ప్రధాని మోదీ హెడ్‌గా, హెూం, రక్షణ, ఆర్థిక శాఖల మంత్రులు మెంబర్లుగా ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జాబితా ప్రకారం.. విమానయాన శాఖ మంత్రి, టీడీపీ నేత కింజరాపు రామ్మోహన్ నాయుడుకు రెండు కమిటీల్లో చోటు దక్కింది. పార్లమెంటరీ వ్యవహారాల కమిటీతో పాటు రాజకీయ వ్యవహారాల కమిటీలో ఆయన ఉన్నారు. ఆదేవిధంగా, రాజకీయ వ్యవహారాల కమిటీలో బొగ్గు గనుల శాఖ మంత్రి, టీబీజేపీ చీఫ్ కిషన్ రెడ్డికి కూడా చోటు దక్కింది. ఇక, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు పార్లమెంటరీ వ్యవహారాల కమిటీలో మోదీ చోటిచ్చారు.

## పిన్నెల్లిని జైలులో కలవడంలో

# జగన్ ఆంతర్యమేమిటి?

- హత్యారోపణ కేసుల్లో ఇరుక్కున్న వ్యక్తికి వత్తాసు సిగ్గుచేటు
- అమాయకుడు, గాంధీ అని చెప్పిన జగన్ సిగ్గుమాలిన నేత
- జనంలోకి రావడానికి భయమేసి జైలుకెళ్లి ఖైదీని కలిశాడు
- ఆయన చేసిన విధ్వంసం ప్రపంచం అంతా చూసింది...
- వైసీపీ పాలనలో మాచర్లలో మారణ హెూమం
- దేశమే ఆశ్చర్యపోయేలా ఆ నియోజకవర్గంలో ఘాతుకాలు
- ఎనిమిది మందిని చంపారు... ఎస్సీ, ఎస్టీ, బీసీలపై దాడులు
- ఐదేళ్లు హత్యలు, అరాచకాలు, విధ్వంసాలు తప్ప చేసింది శూన్యం
- అందుకే 11 సీట్లు ఇచ్చి ప్రజలు బుద్ధి చెప్పారు
- ఆ పార్టీ బంగాళాఖాతంలో కలవడమే.. జగన్‌ను ప్రజలు నమ్మరు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి: ఓడిపోయిన జగన్‌రెడ్డి జనాల మొహం చూడటానికి భయం వేసి జైలులో ఉన్న ఖైదీ మొహం చూడటానికి వెళ్లాడని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. జగన్‌రెడ్డి,ఆయన అనుచరులు గడిచిన ఐదేళ్లు చేసింది హత్యలు, అరాచకాలు, అన్యాయమేనని.. ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాచర్లలో పిన్నెల్లి విధ్వంసం ప్రపంచం అంతా చూసిందని.. హత్యారోపణ కేసుల్లో ఇరుక్కున్న అలాంటి వ్యక్తిని సమర్థిస్తూ జగన్ రెడ్డి జైలుకు వెళ్లి మాట్లాడటం సిగ్గుచేటని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పిన్నెల్లి విధ్వంసాన్ని ఖండిస్తూ ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుని పిన్నెల్లిపై కేసులు పెట్టారని, దాన్ని వక్రీకరించి నేడు టీడీపీపై రుద్దేందుకు వైసీపీ నేతలు కుయుక్తులు పన్ని విమర్శలు చేయడం కంటే నీతి మాలిన రాజకీయం ఇంకోటి లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజ్యాంగాన్ని పిన్నెల్లి ధ్వంసం చేశాడు.. పోలింగ్ బూత్‌లోకి వెళ్లి బ్యాలెట్ బాక్సును నేలకేసి కొట్టింది ప్రపంచం మొత్తం చూసింది. అయినా మళ్లీ సిగ్గు లేకుండా పిన్నెల్లి అమాయకుడు, ఆయన గాంధీ అని, ఏ నేరం చేయలేదని మాట్లాడటానికి జగన్ రెడ్డికి సిగ్గుండాలని దుయ్యబట్టారు.

### ఐదేళ్లు మాచర్లలో అరాచకాలకు విసిగిపోయారు

పిన్నెల్లి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీల మీద దాడులు చేశారు. ఐదేళ్లలో 8మందిని చంపారు. 79 దాడులు చేశారు.జగన్‌రెడ్డి పాలనలో ప్రజలు ఫియర్ సైకోసిస్‌లో ఉన్నారు.అందుకే ఐదేళ్లుమనసులో పెట్టుకుని ఎన్నికల్లో ఫియర్‌ను బయటకు తీసి మిమ్మల్ని ఇంటికి పంపారు.20రోజులు కాకుండానే హామీలను అమలుచేయాలని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.మీరు ఇచ్చిన హామీలను నెరవేర్చామని ఊరూరా ఢంకా బజాయించి చెప్పుకున్నా మీకు ఓటేయలేదు. ప్రజలకు మీరు మంచిచేసి సంక్షేమం అందించి న్యాయం చేసి ఉంటే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ఉంటే ప్రజలు ఆదరించేవారు.అలా చేయకుండా రాష్ట్రాన్నిఆర్థికంగా ధ్వంసంచేసి అరాచకం సృష్టించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేశారు.

### ఇక ప్రజలు భవిష్యత్‌లో జగన్‌రెడ్డిని నమ్మరు

పిన్నెల్లి అరెస్టుతో చంద్రబాబుకు సంబంధం లేదు. ఇకనైనా ప్రజలను తప్పుదారి పట్టించడం మానుకోవాలి. వైసీపీ ఇక బంగాళాఖాతంలో కలిసిపోవాల్సిందే. జగన్‌రెడ్డిపై తెలంగాణ హైకోర్టు రోజు వారీ విచారణకు ఆదేశించింది. ప్రజలను దారి మళ్లించడానికి హత్యారోపణ కేసులు ఉన్న వ్యక్తిని, ఈవీఎంలు పగులగొట్టిన వ్యక్తిని పరామర్శించడానికి వెళ్లి చంద్రబాబుపై విమర్శలు చేస్తున్నాడు. జగన్ రెడ్డికి ఎప్పటికి రాజకీయ అనుభవం రాదు.. పరిపక్వత రాదు.రాష్ట్ర ప్రజలు జగన్‌రెడ్డిని ఇక నమ్మరు. వైసీపీ నేతలను ప్రజలు ఛీకొట్టారు. అందుకే ప్రతిపక్షం కూడా రాకుండా చేశారు.

### ప్రజా విలువలను పెంచే నాయకుడు చంద్రబాబు

టీడీపీ అధినేత చంద్రబాబు రాజ్యాంగాన్ని గౌరవించే వ్యక్తి. దాన్ని పరిరక్షించే వ్యక్తి. 42 సంవత్సరాల జీవిత చరిత్రలో ఏనాడూ అరాచకం, అన్యాయాన్ని ప్రోత్సహించలేదు. రాయచోటి మంత్రి భార్య, కొలికపూడి శ్రీనివాసరావుల ఘటనలపై వెంటనే స్పందించి భవిష్యత్‌లో ఇలాంటివి చేయవద్దని హెచ్చరించారు. ప్రజా విలువలను పెంచే నాయకుడు ఎవరన్నది ఈ ఘటనే చెబుతుంది. టీడీపీలో చట్టాన్ని చేతిలోకి తీసుకుని వ్యవహరిస్తే ఉపేక్షించనని చెప్పిన వ్యక్తి చంద్రబాబు. మీలాగా దోచుకోని అరాచకం సృష్టించమని మా నాయకుడు చెప్పడు.ఐదేళ్లు సొంత రాజ్యాంగం నడుపుకున్న మీకు... నేడు అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంటే మీ మనసు ఒప్పుకోవడం లేదు. మీ పాలన చూసి ప్రజలు విసిగి వేసారారు. అందుకే 11 సీట్లకు పరిమితం చేశారు.

### ప్రజలు కంకణం కట్టుకుని కూటమిని గెలిపించారు

ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన 18 రోజుల్లోనే పేదలకు పింఛన్ పెంచి అందించిన సమర్థ నాయకుడు చంద్రబాబు. మిగిలిన హామీలను కూడా అమలు చేస్తాం. చంద్రబాబు హామీ ఇచ్చారంటే అవి ఖచ్చితంగా అమలు చేస్తారు. జగన్‌రెడ్డి ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. రాజధానిని ధ్వంసం చేశాడు.. నీటిపారుదల వ్యవస్థను నాశనం చేశాడు. తుగ్లక్ చర్యలతో రైతులు, వ్యాపారస్తులు,పిల్లలు ఇలా అన్ని వర్గాల వారు తీవ్రంగా నష్టపోయారు. అందుకే రాష్ట్రాన్ని బాగుచేసేందుకు చంద్రబాబుకు, కూటమి ప్రభుత్వానికి అఖండ మెజార్టీని అందించారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి ప్రజలు కంకణం కట్టుకున్నారని వ్యాఖ్యానించారు.

### సమాజ క్షేమాన్ని ఆకాంక్షిస్తూ...

# సూర్యారాధనలో పవన్‌కళ్యాణ్

- విశిష్టతను వివరించిన వేదపండితులు
- నియమ నిష్టలతో వారాహి ఏకాదశ దిన దీక్షలు

మంగళగిరి: వారాహి దీక్షలలో ఉన్న ఉప ముఖ్య మంత్రి పవన్‌కళ్యాణ్ సమాజ క్షేమాన్ని, దేశ సౌభాగ్యాన్ని ఆకాంక్షిస్తూ సూర్యారాధన ఆచరిస్తున్నారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో గురువారం పూజాధికాలు నిర్వహించారు. దీక్షాబద్ధులైన ఆయన ఆదిత్య యంత్రం ఎదుట ఆశీనులై వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యక్ష భగవానుడిని ఆరాధించి సూర్య నమస్కారం చేశారు. పవన్ గతంలో నిత్యం సూర్య నమస్కారాలు చేసేవారు. వెన్ను సంబంధిత కారణాలతో కొద్దికాలంగా సూర్య నమస్కారాలు చేయడం సాధ్యం కావడం లేదు. అందుకు ప్రతిగా సూర్య నమస్కారాలకు సంబంధించి మంత్రసహిత ఆరాధనను నిర్వర్తించారు. విజ్ఞానాభివృద్ధి, సుఖ సంతోషాలు, క్షేమానికి ప్రత్యక్ష భగవానుడైన సూర్య భగవానుడిని ఆరాధించడం భారతీయ సంస్కృతిలో భాగం. ఆరోగ్యానికి సూర్యారాధన ఎంతో అవసరమని చెబుతూ 'ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్' అనే సూక్తిని ఆయుర్వేద నిపుణులు ప్రస్తావిస్తారు.

**ఆదివారం సూర్యారాధన..**
**భారతీయ సంస్కృతిలో భాగం**

వారాహి ఏకాదశ దిన దీక్షలో భాగంగా చేపట్టిన సూర్యారాధన, దాని విశిష్టతను వేద పండితులు బ్రహ్మశ్రీ కోసిగంటి సుధీర్‌శర్మ, హరనాథ శర్మ, వేణుగోపాలశర్మ పవన్‌కళ్యాణ్‌కు ఉపదేశించారు. 'సమాజ వికాసం, సౌభాగ్యం ఆకాంక్షిస్తూ సూర్యారాధన చేయాలి. మన ప్రజల జీవన విధానంలో భాగమే సూర్య నమస్కారాలు. మన పురాణ, ఇతిహాసాల్లో సూర్యారాధన ప్రస్తావన ఉంది. వనవాసంలో ధర్మరాజు ప్రత్యక్ష భగవానుడిని ప్రార్థించి అక్షయ పాత్ర పొందారు అని మహాభారతం చెబుతోంది. మహా విష్ణువు సూర్యభగవానుడి నుంచి చక్రాయుధాన్ని పొందాడు. ఆరోగ్యానికి సైతం సూర్యా రాధన మేలు చేస్తుంది. బ్రిటిష్ పాలకుల ప్రభావంతో ఆదివారం అంటే సెలవు దినంగా మారిపోయింది. కానీ మన సంస్కృతిలో ఆదివారానికి విశిష్టత ఉంది. రవి వారం అని పిలిచే ఆ రోజు సూర్యుడిని ఆరాధించి పనులకు శ్రీకారం చుట్టేవారు. అందుకే ఆదివారాన్ని కృషి వారం అని కూడా అనవచ్చు' అని వేద పండితులు తెలిపారు. వారాహి దీక్ష, సూర్యారాధన పూజల గురించి వివరిస్తూ 'అర్ష ధర్మం, సనాతన సంస్కృతిపై అత్యంత గౌరవం, శ్రద్ధ పవన్‌కళ్యాణ్‌లో ఉన్నాయి. మహర్షిప్రోక్తమైన మంత్ర విధానంతో పూజాధి కాలు నియమనిష్టలతో సాగుతున్నాయి. సకల వర్గాల ప్రజల మేలును ఆయన ఆకాంక్షించారు' అని వివరించారు.



## దోపిడీకి హద్దులేదా జగన్?

- నిమ్మకాయ నీళ్లకు రూ.28 లక్షలా..
- మండిపడ్డ మంత్రి లోకేష్

ఆమరావతి(చైతన్యరథం): జనం సొమ్ము అయితే చాలు.. నిమ్మకాయ నీళ్లలా 28 లక్షల రూపాయలు మింగేశారంటూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌పై రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మండిపడ్డారు. దోపిడీకి హద్దులేదా జగన్? ప్రజాధనం పందికొక్కులా మెక్కడానికి



సిగ్గులేదా అని ఒక ప్రకటనలో దుయ్యబట్టారు. వైసీపీ పాలనలో గడ్డం గ్యాంగ్ గుడివాడలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవానికి నిమ్మకాయ నీళ్ల కోసమంటూ జనం సొమ్ము 28 లక్షలు దోచేశారు. టిడ్కో ఇల్లు మంజూరుకు ఒక్కో పేదవాడి దగ్గర 3 లక్షల నుంచి 4 లక్షల రూపాయల వరకు దండుకున్నారు. గుడివాడ మున్సిపల్ కమిషనర్ సంతకం ఫోర్జరీ చేసి రూ.70 లక్షలు బిల్లులు చేసుకోవడానికి గడ్డం గ్యాంగ్ విశ్వప్రయత్నాలు చేసింది. అమృత్ పథకం కింద పనులు చేయకుండానే కోట్లు కొల్లగొట్టేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో గడ్డం గ్యాంగ్ గుడివాడ నియోజకవర్గాన్ని గుల్ల చేసిందనడానికి ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమేనని లోకేష్ విమర్శించారు.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా జగన్ తీరు

**- ఎమ్మెల్సీ పంచుమర్తి ధ్వజం**

ఆమరావతి(చైతన్యరథం): మాజీ సీఎం జగన్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని టీడీపీ ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ విమర్శించారు. మాచర్ల నియోజకవర్గంలో లెక్కలేనన్ని అరాచకాలకు పాల్పడి, టీడీపీ నేతలను హత్య చేసి, దాడులకు తెగబడి చివరికి పోలింగ్ సందర్భంగా ఈవీఎంను ధ్వంసం చేసి, హత్యా యత్నాలకు పాల్పడిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని జైలుకెళ్లి పరామర్శించిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు పైనా, టీడీపీపైనా జగన్ చేసిన విమర్శలను పంచుమర్తి తప్పు బట్టారు. ఈవీఎం ధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పిన్నెల్లికి వంత పాడుతూ జగన్ మాట్లాడటం సిగ్గుచేటన్నారు. నిందితులకు జగన్ వత్తాసు పలకబట్టే ఐదేళ్లలో వైసీపీ నేతలు లెక్కలేని అరాచకాలు చేశారన్నారు. వైసీపీ నేతలు జైలు పాలు కావడానికి సగం కారణం జగనే అన్నారు. పిన్నెల్లి చేసిన పాపాలకు నెల్లూరు జైల్లో కాదు తీహార్ జైల్లో వేయాలి. దాడులు గురించి జగన్ మాట్లాడడం విడ్డూరం. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో టీడీపీ కార్యకర్తలపై జరిగిన దాడులు జగన్ కనపడలేదా? ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా కూడా జగన్ బుద్ధి ఏమాత్రం మారలేదని పంచుమర్తి దుయ్యబట్టారు.

### పిన్నెల్లికి ములాఖత్‌లు లేవని తెలిసీ..

# గొడవ పెట్టుకునేందుకే జగన్ వెళ్లారు

**ధ్వజమెత్తిన హోంమంత్రి అనిత**

- మానవతా దృక్పథంతో అనుమతించాం
- ఈవీఎం ధ్వంసం చేసి, హత్యాయత్నాలకు పాల్పడిన పిన్నెల్లి అమాయకుడా?
- అక్రమ అరెస్టంటూ జగన్ వ్యాఖ్యలు సిగ్గుచేటు
- పిన్నెల్లిని కలవడానికి జగన్ రూ.25 లక్షలు పెట్టి హెలికాప్టర్లో వెళ్లారు



అమరావతి(చైతన్యరథం): నెల్లూరు జైల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని కలిసేందుకు చట్టపరంగా అనుమతించే ములాఖత్‌లు అయిపోయాయని తెలిసికూడా ఉద్రిక్తతలను రెచ్చగొట్టేందుకు మాజీ సీఎం జగన్‌రెడ్డి అక్కడికి వెళ్లారని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత చెప్పారు. ఆయితే పిన్నెల్లి ములాఖత్‌లు అయిపోయినప్పటికీ మానవతా దృక్పథంతో జగన్‌కు అనుమతిచ్చినట్లు తెలిపారు. మంత్రి అనిత గురువారం మీడియాతో మాట్లాడుతూ ఈవీఎం పగులగొట్టి, హత్యాయత్నాలకు పాల్పడిన పిన్నెల్లిని కలిసేందుకు జగన్ రూ.25 లక్షలు ఖర్చు పెట్టుకుని వెళ్లారన్నారు. ఈవీఎం బద్దలు కొట్టడం, హత్యాయత్నం వంటి అంశాల్లో పిన్నెల్లి పక్కా ఆధారాలతో దొరికిపోయారు. ఆయన అరెస్ట్ ఎలా జరిగిందో అందరికీ తెలుసు. మాజీ ముఖ్యమంత్రి జగన్ ఓ ఖైదీని కలవాలని నిర్ణయించుకున్నారు... అది ఆయన ఇష్టం. డబ్బుంది కాబట్టి పాతిక లక్షలు ఖర్చుపెట్టుకుని నెల్లూరు వెళ్లారు. పిన్నెల్లికి ములాఖత్‌లు అయిపోయినప్పటికీ, మేం మానవతా దృక్పథంతో ఆలోచించి అనుమతి ఇచ్చాం. నాడు చంద్రబాబును అరెస్ట్ చేసినప్పుడు కుటుంబ సభ్యులకు మూడో ములాఖాత్ ఇచ్చేవారు కాదు. కానీ ఇప్పుడు తనకు అనుమతి లేదని తెలిసి కూడా జగన్ నెల్లూరు బయల్దేరారంటే అక్కడ గలాటా సృష్టించడానికే అని అర్థం అవుతోంది. మేం నిబంధనలు పట్టించుకోకుండా మానవతా కోణంలో అనుమతి మంజూరు చేశాం. కానీ జగన్ జైలు నుంచి బయటికి వచ్చి, పిన్నెల్లిని అక్రమంగా అరెస్ట్ చేశారని అంటున్నారు. పోలింగ్ రోజునాటి సీసీ టీవీ ఫుటేజి చూసినవారెవరైనా పిన్నెల్లిది అక్రమ అరెస్ట్ అంటారా? అతడ్ని అరెస్ట్ చేయాలని కోర్టు సైతం ఉత్తర్వులిచ్చింది. మేం చట్టప్రకారం చర్యలు తీసుకుంటుంటే, వాటిని దాడులు అని దుష్ప్రచారం చేస్తున్నారు. మరి జగన్ ఐదేళ్ల కిందట పాలన మొదలు పెట్టినప్పటి నుంచి చేసిన వాటిని ఏమనాలి? ప్రజావేదిక కూల్చివేత నుంచి మీరు చేసినవి ఏమిటి... దాడులు కాదా? నా మీదే 23కేసులు పెట్టారు. మేం కక్ష తీర్చుకోవాలనుకుంటే పరిస్థితి వేరేగా ఉండేది. ఇవాళ వచ్చి ప్రతీకార దాడులు అంటూ రెచ్చగొడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమంగా పెట్టిన కేసులపై విచారణజరిపిస్తాం. న్యాయపరంగా చర్చించి తదుపరి నిర్ణయం తీసుకుంటామని హోం మంత్రి అనిత వెల్లడించారు.

### మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీల్లో

# తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

- రెండిరటిలో అభివృద్ధి పనులు చేపట్టాలి
- అధికారులకు మంత్రి నారాయణ ఆదేశం
- ఎమ్మెల్యే కందుల వినతితో స్పందించి సమీక్ష
- హాజరైన జలవనరుల మంత్రి నిమ్మల



వెలగపూడి: ప్రకాశం జిల్లా మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను మున్సిపల్‌శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆదేశించారు. తన నియోజకవర్గంలోని రెండు మున్సిపాలిటీలలో తాగునీటి ఎద్దడిని అరికట్టాలని మంత్రి నారాయణను మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు.

ప్రతి ఏటా జూలై రెండవ వారంలో నాగార్జున సాగర్ కుడి కాలువ నుంచి మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీలకు నీటిని విడుదల చేస్తారని... దానికంటే ముందుగానే ఈసారి తాగు నీటి సమస్య వచ్చిందని వివరించారు. స్పందించిన నారాయణ వెలగపూడి సచివాలయంలోని రెండో బ్లాక్‌లో తన చాంబర్‌లో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఒంగోలు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ, మార్కాపురం, పొదిలి మున్సిపల్ అధికారులతో ఈ అంశంపై చర్చించారు.వెంటనే ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.రెండు మున్సిపాలిటీల్లో బోర్లు ఉన్నప్పటికీ ఆ నీరు తాగడానికి పనికిరాని విధంగా ఉందని.. ఇతర అవసరాలకు మాత్రం ఆ నీరు వాడుకోవచ్చని అధికారులు ఈ సందర్భంగా వివరించారు. తాగునీటికి ముందు ప్రాధాన్యం ఇచ్చి అవసరమైనన్ని ట్యాంకర్లను వినియోగించాలని మంత్రి వారికి సూచించారు. ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతో ఈ రెండు మున్సిపాలిటీల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. అటు నాగార్జునసాగర్ ఇంజనీరింగ్ అధికారులతోనూ జలవనలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశంపై ఫోన్‌లో మాట్లాడారు. సాగర్‌లో ప్రస్తుతం నీటిమట్టం డెడ్ స్టోరేజ్‌కు చేరుకుందని అధికారులు మంత్రికి వివరించారు. నాగార్జునసాగర్‌లో వాస్తవ పరిస్థితి, తాగునీటి సరఫరాపై వివరాలు అందించాలని అధికారులను నిమ్మల ఆదేశించారు. మార్కాపురం, పొదిలి మున్సిపాలిటీలకు తాగునీరు అందించేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో హాజరుకావాలని సూచించారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

## సంపాదకీయం

### పతనాన్ని వెతుక్కుంటూ..!

[illegible]

## మాటకు మాట



**వైసీపీ ఐదేళ్ల పాలనలో అమరావతిలో నిర్మాణాలు చేపట్టాం. రోడ్లు, భవనాల నిర్మాణాలు ముందుకు తీసుకెళ్లాం: మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్**



[illegible]

### రైతు కాడి వదిలేస్తే..

# ఆహార భద్రతకే ముప్పు!

[illegible]

-నీరుకొండ ప్రసాద్

పెట్టుబడులు భారీగా పెరిగి అప్పులు పెరుగుతున్న రైతులకు ఉపశమనంగా 2024-25 పంటకాలానికి 14 రకాల పంటలకు కేంద్రం మద్దతు ధరలు ప్రకటించింది. వరి సాధారణ రకానికి రూ.117 పెంచి రూ.2300గా, గ్రేడ్ ఏ రకానికి రూ.117 పెంచి 2320గా ప్రకటించింది. జొన్నలు హైబ్రిడ్ రకానికి రూ.191 పెంచి రూ.3371గా, మాల్దండి రకానికి రూ.196 పెంచి 3421గా ప్రకటించింది. సజ్జలకు రూ.125 పెంచి రూ.2625గా, రాగులకు రూ.444 పెంచి 4290గా నిర్ణయించింది. మొక్కజొన్నకు రూ.135 పెంచి రూ.2225గా, కందులకు రూ.550 పెంచి 7530గా, పెసలకు రూ.124పెంచి రూ.8682గా నిర్ణయించింది. మినుములకు రూ.450 పెంచి రూ.7400, వేరుశనగ రూ.406పెంచి రూ.6783, పొద్దుతిరుగుడు రూ.520 పెంచి రూ.7280, నువ్వులు రూ.632 పెంచి రూ.9267గా నిర్ణయించింది. నైగర్ విత్తనాలకు రూ.983 పెంచి రూ.8717గా, కాటన్ మధ్యరకం రూ.501 పెంచి రూ.7120గా, పొడుగు రకానికి రూ.501 పెంచి రూ.7521గా కేంద్రం మద్దతు ధర నిర్ణయించింది.

చైతన్యరథం

# ఐదేళ్లు ఆటవిక పాలన సాగించిన జగన్

## నేడు టీడీపీపై విమర్శలు సిగ్గుచేటన్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

- జగన్ మళ్లీ జైలుకు పోయే సమయం దగ్గర పడింది
- ఐదేళ్లు జగన్ రాష్ట్రానికి చేసిందేమీలేదు
- 21 రోజులకే అన్నీ చేయాలంటూ చంద్రబాబుపై విమర్శలు విడ్డూరం
- ఐదు వేలిచ్చి వాలంటీర్లతో వైసీపీకి ఊడిగం చేయించుకున్నారు
- వైసీపీ నేతల అవినీతిని బయట పెట్టి బుద్ధి చెబుతాం
- మాచర్లను అరాచకానికి అడ్డాగా మార్చిన పిన్నెల్లికి జగన్ వంతపాడుతున్నారు



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఉన్న వనరులన్నీ దోచుకుని.. ప్రశ్నిస్తే పీకలు కోసి సొంత రాజ్యాం గంతో ఆటవిక పాలన సాగించిన జగన్ రెడ్డి, ఆయన తాబేదారులు నేడు టీడీపీ పాలనపై నిరాధార ఆరోపణ లు చేస్తున్నారని.. గత ప్రభుత్వ హయాంలో పలు ప్రాం తాల్లో వైసీపీ మూకలు రెచ్చిపోయి టీడీపీ నేతల పీకలు కోసి చంపుతుంటే జగన్‌రెడ్డి ఎందుకు మాట్లాడలేదని రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో ఆయన గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించి పోలింగ్ బూత్ లోకి చొరబడి ఈవీఎం బాక్సును పగలగొట్టిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని పరామర్శించడానికి మాజీ సీఎం జగన్‌రెడ్డి లక్షల రూపాయలు ఖర్చుపెట్టి హెలికాప్టర్‌లో వెళ్లాడని విమర్శించారు. గత నాలుగు పర్యాయాలు మాచర్ల శాసన సభ్యుడిగా ఉండి పిన్నెల్లి చేసిన అరాచ కం అంతా ఇంతా కాదు. మాచర్ల విధ్వంసకారుడికి హైకోర్టులో బెయిల్ రాకపోవడంతో లొంగిపోవాల్సి వచ్చింది. పిన్నెల్లిని పరామర్శించడానికి వచ్చిన జగన్ రెడ్డి పరామర్శించి పోకుండా, టీడీపీ అధినేత, ముఖ్య మంత్రి చంద్రబాబుపై నోరు పారేసుకోవడాన్ని ఖండిస్తు న్నాం. మాచర్లలో గడిచిన ఐదేళ్లలో టీడీపీ నేతలపై లెక్కలేనన్ని దాడులు జరిగాయి. జై జగన్ అననందుకు తోట చంద్రయ్య అనే బీసీ నాయకుడిని పీక కోసి చం పారు. మాచర్లకు వచ్చిన టీడీపీ నేతలు బొండా ఉమా, బుద్దా వెంకన్నలపై దాడిచేశారు. నేడు మాచర్లలో వైసీపీ నేతల అరాచకాలను ప్రజలు తిప్పి కొట్టారు. అరాచక వ్యక్తులను జగన్‌రెడ్డి వెనుకేసుకు వస్తున్నాడని రాంప్రసాద్‌రెడ్డి దుయ్యబట్టారు.

### రాష్ట్రానికి జగన్ చేసింది శూన్యం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన 21 రోజులకే ఇచ్చిన హామీలను అమలు చేయలేదని జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. (ఐదు సంవత్సరాలు ముఖ్య మంత్రిగా ఉన్న జగన్‌రెడ్డి చేసింది శూన్యం. సంక్షేమం పేరుతో రాష్ట్ర ఖజానాను లూటీ చేశారు. బటన్ నొక్కు డు పేరుతో ప్రజలను మోసం చేశాడు. అభివృద్ధి చేయ డంలో విఫలం అయ్యాడు. కేంద్ర నిధులు తీసుకురా లేకపోయాడు. కేసుల కోసం ఢిల్లీ పర్యటనలకు వెళ్లాడు తప్పించి, రాష్ట్రానికి ఏ విధమైన లాభం చేకూర్చలేదు. రాష్ట్రంలో ఉన్న వనరులన్నీ వైసీపీ నేతలు దోచుకున్నా రు. శ్యాండ్,ల్యాండ్, వైన్ దేన్నీ వదలకుండా దోచుకుని వైసీ నేతలు ఖజానాను నింపుకున్నారు. టీడీపీ అధినేత ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం. బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చిన హామీల అమలుకు ఐదు సంతకాలు పెట్టిన గొప్ప వ్యక్తి చంద్రబాబు. ఐదు వేలు ఇచ్చి వాలంటీర్ల పేరుతో ఇంజనీరింగ్ విద్యార్థులను వైసీపీకి ఊడిగం చేయించుకున్న వ్యక్తి జగన్‌రెడ్డి. గత ఐదేళ్లలో ఏ గ్రామంలోనూ ఒక్క అభివృద్ధి పని జరగలేదు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించలేదు. వ్యవసాయా న్ని నిర్వీర్యం చేశారు. జగన్ పాలనలో వైసీపీ కార్య కర్తల ఇళ్లలో రైతు భరోసా కేంద్రాలను పెట్టి నెల నెల బిల్లులు చేసుకున్నారే కాని రైతులకు చేసింది ఏమీ లేదు. వంట మనుషులు ఎక్కువ.. వంట సామాను తక్కువ అన్నట్లుగా వైసీపీ పాలన సాగింది. మా ముఖ్య మంత్రి ఎక్కడా లేని విధంగా స్కిల్ సెన్సెస్ (నైపుణ్య గణన)ను చేపడుతున్నారు. రాష్ట్రంలో ఉపాధి కల్పనకు స్కిల్ సెన్సెస్ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు.

### ప్రజాతీర్పును సద్వినియోగం చేసుకుంటాం

ఈ నెల 1న పింఛన్ల పంపిణీ సందర్భంగా రాష్ట్రం లో పండగ వాతావరణం నెలకొంది. 28 రకాలు పించ న్లు ఇచ్చి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక వ్యక్తి సీఎం చంద్రబాబు. అలాంటి నాయకుడిపై ఒక రౌడీని పరా మర్శించడానికి వచ్చిన జగన్‌రెడ్డి విమర్శలు చేయడం సిగ్గుచేటు. వచ్చే ఐదు సంవత్సరా ల్లో రాష్ట్రం రూపు రేఖలు మార్చి చూపిస్తాం. వైసీపీ చేసిన అక్రమాలను బయటకు తీస్తాం. వైసీపీ నేతల్లా విధ్వంసాలు, అక్ర మాలు, అన్యాయాలు చేయడం.. ఎదిరించిన వాళ్లను చంపడం టీడీపీ నేతలకు తెలియదు. టీడీపీకి ప్రజలు ఇచ్చిన ఘన విజయాన్ని సద్వినియోగం చేసుకుని గౌరవంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు మనం చేయకూడదని, ప్రజల మన్ననలు పొందాలని చంద్రబాబు మాకు సూచించారు. ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజ లకు రుణపడి ఉండాలని మా నాయకుడు చెప్పారు. భారత దేశంలో ఎప్పుడు లేని విధంగా కూటమికి అఖండ మెజార్టీని ఇచ్చారు. ఎన్నడూ లేనంతగా ఓట్ల శాతంతో ప్రజలు మమ్మల్ని గెలిపించారు. జగనేమో 40 శాతం ఓట్లు వచ్చాయని డబ్బాలు కొట్టుకుంటున్నా డని రాంప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తారు.

### సానుభూతి కోసం అబద్ధాలు

జగన్‌రెడ్డి అతిత్వరలో జైలుకు పోయే సమయం ఆసన్నమైంది. ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి పాత తప్పులు కప్పిపుచ్చుకుంటూ వచ్చాడు. ప్రజల దగ్గర సానుభూతి కొట్టేసేందుకు చెబుతున్న అబద్ధాలను ఇకనైనా జగన్‌రెడ్డి మానుకోవాలి.గత ఐదు సంవత్సరాల్లో చట్టపరంగా ప్రతిపక్షానికి ఇవ్వాల్సిన గౌరవం ఇవ్వలేదు. అందుకే వైసీపీకి ప్రజలు ప్రతిపక్ష హోదాను కూడా ఇవ్వలేదు. వైసీపీకి ప్రతిపక్ష హోదా లేకపోయిన జగన్‌రెడ్డిని గౌరవించి అసెంబ్లీలో మంత్రుల తర్వాత ప్రమాణ స్వీకారం చేసేందుకు అవకాశం కల్పించారు. టీడీపీ పాలనలో ఎవరిపై కక్ష సాధింపు ఉండదు. వైసీపీ నేతలు చేసిన పాపాలే వారిని కట కటాల వెనక్కి నెడతాయి. ఎవరైతే అధికార దుర్వినియో గానికి పాల్పడ్డారో చట్టప్రకారం వాళ్లు శిక్ష అనుభవి స్తారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబుకు చేయని అవమానాలు లేవు. పుంగనూరు, అంగళ్ళ ఘటనలే వైసీపీ అరాచకానికి ఉదాహరణ. పోలీసులను అడ్డం పెట్టుకుని రౌడీలతో రాళ్లదాడి చేసింది ప్రజలు మరిచిపోరు. మీ అరాచకాన్ని చూసే ప్రజలు వైసీపీని తిరస్కరించారు. మీ ఐదేళ్ల పాలనలో ప్రజలకు మీరు చేసింది ఏమీ లేదు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే ప్రజ ల్లోకి రావాలి ప్రజా సమస్యలపై పోరాడాలి. అనవసర మైన అవాకులు చవాకులు పేలితే చూస్తు ఊరుకోబో మని రాంప్రసాద్‌రెడ్డి హెచ్చరించారు.

### జగన్‌రెడ్డి చుట్టూ ఉండేది రౌడీలు, దొంగలే

జగన్ రెడ్డి చుట్టూనే రౌడీలు, దొంగలు ఉన్నారు. మళ్లీ టీడీపీ నేతలు దాడులు చేస్తున్నారంటూ మాట్లాడటం సిగ్గుచేటు. గత ప్రభుత్వం చేసిన తప్పులు మేం చేయం.. శాంతియుతంగా సన్మార్గంలో వెళ్లాలని మేము చెబుతుంటే సిగ్గులేకుండా మేము దాడులు చేస్తున్నామని మాట్లాడుతున్నారు. పోలీసులు, అధికారులను అడ్డు పెట్టుకుని టీడీపీ కార్యకర్తలపై దాడి చేసి చంపించినప్పుడు జగన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదు. గూగుల్‌లో మాచర్ల అని కొడితే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డిల అరాచకం వస్తుంది. సస్యశామలమైన మాచర్లను రక్తపాత ప్రాంతంగా మార్చి ఘనత పిన్నెల్లి సోదరులకే దక్కుతుందని రాంప్రసాద్ రెడ్డి విమర్శించారు.

# ఫైళ్లు దగ్ధం చేసినంత మాత్రాన దొంగలు తప్పించుకోలేరు

- చిత్రగుప్తుడి పాపాల చిట్టా కంటే జగన్ అండ్ కో చిట్టా పెద్దది
- దోపిడీలో అధికారులు భాగస్వాములు కావడం సిగ్గుచేటు
- వాసుదేవరెడ్డి, సమీర్‌శర్మలు అప్రూవర్‌లుగా మారాలి
- జేపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కట్టకుండానే రూ.800 కోట్లు నొక్కారు
- ఆ డబ్బును కట్టేదాకా వారిని వదిలిపెట్టేది లేదు
- పాపాల పెద్దిరెడ్డి వంటి నేతలు దోచినదంతా కక్కిస్తాం
- దోపిడీకి కాదేది అనర్హం అన్నట్లు రాష్ట్రాన్ని లూటీ చేశారు
- విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చి అందరినీ శిక్షిస్తాం
- వైసీపీ నేతలు కటకటాల్లోకి వెళితే తప్ప ప్రాయశ్చిత్తం జరగదు
- టీడీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ వ్యాఖ్యలు



మంగళగిరి: అగ్గిపుల్ల, సబ్బుబిల్ల, కుక్కపిల్ల కాదేది కవితకు అనర్హం అన్నట్లు... జగన్‌రెడ్డి, వైసీపీ నేతలు కూడా దేనిని వదలకుండా దోచుకున్నారని మాజీ మంత్రి కె.ఎస్.జవహర్ మండిపడ్డారు. దోచుకున్న ఫైళ్లు దొరక్కుండా దగ్ధం చేసినంత మాత్రాన చేసిన పాపాల నుంచి తప్పించుకోలేరని వ్యాఖ్యానించారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. ఏ నేరస్తుడైనా ఏదొక చోట దొరకాల్సిందే. ఎన్ని ఫైళ్లు దగ్ధం చేసినా వైసీపీ నేతల పాపాల చిట్టా అంతా టీడీపీ దగ్గర ఉంది. దొంగలతో పాటు అధికారులు కూడా భాగస్వాములు కావడం సిగ్గుచేటు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి సమీర్ శర్మ డ్రైవర్ నాగరాజుకు ఫైళ్లు దగ్ధం చేయమని చెప్పడం దారుణం. వీరిపై వెంటనే కేసులు పెట్టి కటకటాల్లో వేయాలి. ఒకప్పుడు వాసుదేవరెడ్డి బేవరేజెస్, ఎక్సైజ్‌లో అక్రమంగా కోట్లు కొల్లగొట్టారు.. ఇప్పుడు లెక్కిస్తుంటే అక్రమాల లెక్కలు తేలడం లేదు. ఐఏఎస్ అధికారులుగా ఉండి జగన్ రెడ్డి, అలీబాబా 40 దొంగలకు సహకరిస్తూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. ఫైళ్లను అమరావతిలో దగ్ధం చేశారు..కరకట్టపై దగ్ధం చేశారు. ప్రజలు అప్రమత్తమై పట్టుకుంటే కొన్ని దొరికాయి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి వాసుదేవరెడ్డిని, కరకట్టపై ఫైళ్లను దగ్ధం చేయించిన సమీర్ శర్మలపై థర్డ్ డిగ్రీలను ప్రయోగించి నిజాలను బయటకు తీయాలి. వీరి వెనుక ఎవరు ఉన్నా వదిలిపెట్టేది లేదు. వారి పాపాల చిట్టాను బయటకు తీయాలి. చిత్రగుప్తుడి దగ్గర ఉన్న పాపాల చిట్టాకంటే వైసీపీ నేతల పాపాలు ఎక్కువగా ఉన్నాయి. వారి పాపాలపై విచారణ జరిపి బయటపెట్టి శిక్షిస్తాం.

### పాపాల పెద్దిరెడ్డి గనులనే మాయం చేశాడు

వైసీపీ అధికారంలోకి వచ్చాక జేపీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దాదాపు రూ. 800కోట్లు కట్టకుండానే కట్టామని చెప్పి మోసం చేశారు.జగన్‌రెడ్డి ఏవిధంగా దోపిడీ దారులను ప్రోత్సహించారో ఇదే ఉదాహరణ. ఆ డబ్బు ప్రభుత్వా నికి కట్టేదాకా వారిని వదిలిపెట్టం.ఇక పాపాల పెద్దిరెడ్డి గనులనే మాయం చేశాడు...నేడు ఫైళ్లు ఒక లెక్క వాటి ని మాయం చేయడానికి యత్నిస్తున్నాడు. పెద్దిరెడ్డి అక్ర మాలకు సంబంధించి ఎవరైతే అధికారులు సహకరిం చారో వారు అప్రూవర్‌గా మారాలి. అలాగే వాసుదేవ రెడ్డి, సమీర్‌శర్మలు అప్రూవర్‌గా మారి ప్రభుత్వానికి నిజం చెప్పాలి. దోచుకున్న దోపిడీని ప్రజలకు పంచా ల్సిన అవసరం ఉంది. వైద్యఆరోగ్య శాఖ, గ్రూప్ 1లో అనేక అవకతవకలు జరిగాయి. వాటిని బయటపెట్టా ల్సిన అవసరం ఉంది. నాడు నేడు పేరుతో దోచుకు న్నారు. గతంలో స్కూల్ విద్యార్థుల కోసం ఉంచిన సైకిళ్లను ఏం చేశారో తెలియదు. రోడ్లు వేయకుండా వేసినట్లు చూపి బిల్లులు తీసుకున్నారు. పోలవరంను ముంచారు.. అమరావతిలలో మట్టి, ఇసుక, కంకరను కూడా వదలకుండా దోచుకెళ్లారు. వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలి.

### ఫైళ్ల దగ్ధంపై నోరు విప్పి జగన్ సత్యశీలతను నిరూపించుకోవాలి

జగన్‌రెడ్డి సత్యహరిశ్చంద్రుడని చెప్పుకుంటాడు. నేడు ఫైళ్ల దగ్ధంపై బయటకు వచ్చి మాట్లాడి సత్యశీలత ను నిరూపించుకోవాలి. జగన్ తన అనుంగులు ఏ విధంగా దోచుకున్నారో... తానే చెప్పాలి. నెల్లూరు కోర్టుల్లో ఉన్న కాగితాలను కూడా కాకాణి తగలబెట్టించాడు. వైసీపీ నేతల పాపాలు పండాయి. ప్రజా కోర్టులో తీర్పు ఇచ్చారు. అలాగే న్యాయస్థానంలో కూడా తీర్పు జరిగి వైసీపీ నేతలు కటకటాల్లోకి వెళితే తప్ప వారు చేసిన పాపాలకు ప్రాయశ్చిత్తం జరగదు. నేర ప్రవృత్తి కలిగిన వ్యక్తులకు అధికారులు సహకరించి ఫైళ్లను దగ్ధం చేస్తే మూల్యం చెల్లించుకుంటారు. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఫైళ్లను భద్రపరచాలి. ఏ కాగితం బయటకు వెళ్లడానికి వీల్లేదు. అక్రమంగా దోచుకుని నేడు ఫైళ్లను దగ్ధం చేస్తే వారి పాపం పోతుం దనుకుంటున్నారేమో...అధికారులు ఇకనైనా మారి ఏ ఫైళ్లు దగ్ధం చేశారో చెప్పాలని హితవుపలికారు.

చైతన్యరథం

# ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో యువతకు ఉపాధి





- శిక్షణ ఇచ్చి.. అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక వేదిక
- శిక్షణ తీసుకుని విదేశాలకు వెళ్తున్న పలువురు టీచర్లు
- మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా సర్టిఫికెట్లు పంపిణీ

అమరావతి(చైతన్యరథం): ఎన్నారై టీడీపీ ఆధ్వర్యంలో 2022 నుండి ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్. టీడీపీ ఆధ్వర్యంలో శిక్షణ పొంది విదేశాలలో ఉద్యోగాలకు వెళ్తున్న 120 మంది టీచర్లకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో గురువారం సర్టిఫికెట్లు అంద జేశారు. వీరిలో దాదాపు 21మంది ఐటీఐ ఎలక్ట్రానిక్స్, మరో 31 మంది హోటల్ మేనేజ్‌మెంట్ చేసిన వారు ఉన్నారు. వారికి మంత్రి సర్టిఫికెట్లు అందించారు.

### శిక్షణతో పాటు ఉద్యోగం గొప్ప విషయం: మంత్రి కొండపల్లి

ఆ కార్యక్రమంలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించడానికి ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేసి, వారికి శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించడం గొప్పవిషయమని ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్‌ను కొనియాడారు. శిక్షణ తీసుకుని విదేశాలకు వెళ్తున్న టీచర్లను ఆయన అభినందించారు. విదేశాలకు వెళ్తున్న టీచర్లు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గొప్ప స్థాయికి వెళ్లాలని సూచించారు. మాతృభూమికి మేలు చేయాలని కోరారు. విదేశాలకు వెళ్లిన ఉద్యోగులు ఇక్కడ యువతను ప్రోత్సహించాలని కోరారు. విదేశాలకు వెళ్తున్న టీచర్లు గురువులకు ఉన్న గౌరవాన్ని నిలబెట్టాలన్నారు.భువనేశ్వర్‌లో మాదిరిగా వరల్డ్ స్కిల్ సెంటర్ ఏర్పాటుకు కృషి చేసి ఏపీలో యువతకు నైపుణ్యాలను అందించి ఉద్యోగావకాశాల కల్పనకు కృషి చేస్తానని తెలియజేశారు. నైపుణ్యం ఉన్న యువత కు ప్రపంచ వ్యాప్తంగా మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విదేశాలకు వెళ్తున్న టీచర్లు.. అక్కడివారు మనకంటే ఎక్కువ, మనం వారి కంటే తక్కువ అనే ఆలోచన లేకుండా అందరూ సమాన మేననే మానవత్వంతో మెలగాలని సూచించారు.మంచి విషయాలను నేర్చుకుని గొప్ప స్థాయిలో సొంత దేశానికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.



### నైపుణ్యాల పెంపునకు శిక్షణ
**- రవికుమార్**

ఎన్నారై టీడీపీ అధ్యక్షుడు డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ యువతలో మంచి నైపుణ్యం ఉంటే ఎక్కడైనా ఉద్యోగాలు వస్తాయని అందుకే యువతకు నైపుణ్యాలు అందించేందుకు టీడీపీ ఆధ్వర్యంలో ప్రత్యే క కార్యక్రమానికి శ్రీకారం చుట్టి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. స్కిల్ ఉన్న యువతకు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప అవకాశాలు ఉన్నాయన్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు వారిలో స్కిల్‌ను పెంచేం దుకు ఇక నుండి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తుం దన్నారు. టీడీపీ ఆధ్వర్యంలో శిక్షణ పొంది విదేశాలకు వెళ్లిన ఉద్యోగులు విజయవంతంగా వారి ఉద్యోగాలను కొనసాగిస్తున్నారని తెలిపారు. విదేశాలకు వెళ్తున్న ఉద్యోగులకు అక్కడ టెక్రా ఐటీ సర్వీసెస్ సీఈఓ మేకా శ్రీకాంత్ సపోర్ట్ చేస్తారని వారికి తాత్కాలికంగా వసతి సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. అక్కడికి వెళ్లాక అందరి తో స్నేహపూర్వకంగా ఉండాలని, అమెరికా సంస్కృతిని కూడా గౌరవించాలని సూచించారు. అక్కడి విద్యార్థులతో టీచర్‌గా కాకుండా ఫ్రెండ్‌గా ఉండిగురువుగా గొప్ప ఖ్యాతిని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ గ్లోబల్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీ అధ్యక్షుడు జిలానీ, ఏపీఎన్ఆర్టీ సీఈఓ, తదితరులు పాల్గొన్నారు.





# టీడీఆర్ బాండ్లలో అక్రమాలపై విచారణ

## నివేదిక వచ్చాక చర్యలు: మంత్రి నారాయణ

అమరావతి: పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణంలో టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయని, వాటిని కొనుగోలు చేసిన వారంతా ప్రస్తుతం ఇబ్బందులు పడుతున్నారని మంత్రి నారాయణ అన్నారు. సచివాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నెల్లూరు, కడప లే అవుట్ల అనుమతుల్లో ఎక్కువగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. వాటిపై విచారణకు కమిటీలు వేశాం. విచారణ నివేదికలు వచ్చాక వాటి ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటాం. తణుకులో టీడీఆర్ బాండ్లలో అనేక అక్రమాలు జరిగాయి. రూ.36 కోట్లు చెల్లించాల్సిన చోట రూ.700 కోట్లకు పైగా పంపిణీ జరిగినట్లు నివేదిక వచ్చింది. దానిపై పూర్తిగా చర్చించిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని మంత్రి నారాయణ చెప్పారు.



పట్టణ ప్రాంతాల్లో అర్బన్ అథారిటీ కడుతున్న ఇళ్లకు ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. సీఎం చంద్రబాబుతో చర్చించిన తర్వాత వాటిపై ముందుకెళ్తాం. గత ప్రభుత్వం ఆర్థిక నిర్వహణ సరిగా చేయకుండా మున్సిపాలిటీలకు అందాల్సిన నిధులను దారి మళ్లించింది. టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ బ్యాంక్ నుంచి రూ.5,300 కోట్లు తీసుకొచ్చాం. ఆ మొత్తం 2019 ఫిబ్రవరిలో మంజూరైంది. గత నెల 30తో గడువు ముగియగా తెచ్చిన నిధుల్లో గత వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.240 కోట్లే ఖర్చు చేసింది. అందులో సగం ఖర్చు చేసినా ఈ రాష్ట్రంలోని మున్సిపాలిటీల్లో మౌలిక సదుపాయాలు సమకూరేవి. ఆ ప్రాజెక్టు గడువు పెంచమని లేఖ రాశాం. అమృత్-1, అమృత్-2 తాగునీటి ప్రాజెక్టుల నిధులు కూడా వినియోగించలేదు. 15వ ఫైనాన్స్ కమిషన్లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.500 కోట్లకు పైగా వస్తే దానికి మ్యాచింగ్ గ్రాంట్ నిధులు ఇవ్వకుండా వైసీపీ ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేసింది. మరోపక్క బిల్లులు సరిగా అప్లోడ్ చేయక రూ.1150 కోట్లు పెండింగ్లో ఉన్నాయి. గత టీడీపీ ప్రభుత్వం 9 లక్షల టిడ్కో ఇళ్లను చేపడితే వైకాపా ప్రభుత్వం వాటిని పట్టించుకోలేదని మంత్రి నారాయణ తెలిపారు.

# ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

## నివాళులర్పించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

మంగళగిరి: మన్యం వీరుడు, పోరాట యోధుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతిని గురువారం మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడిరచిన విప్లవ జ్యోతి అల్లూరి పోరాట పటిమ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు.

తెలుగు నేలకు స్వాతంత్ర్య పోరాటం నేర్పి బ్రిటిష్ పాలకులను హడలెత్తించి మన్యం గుండెల్లో కొలువైన పోరాట యోధుడు అల్లూరి అని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ కోఆర్డినేటర్లు బుచ్చి రాంప్రసాద్, రాజశేఖర్, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎ.వి.రమణ, నేతలు కృష్ణ, పారా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# రైతుల బకాయిల చెల్లింపునకు రూ.1000 కోట్లు విడుదల

- బకాయిల బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది
- గత ప్రభుత్వం రైతులను ముంచేసింది... ధాన్యం కొనుగోలు చేసి రూ.1659 కోట్లు చెల్లించలేదు
- పౌరసరఫరాల శాఖనూ అప్పుల్లో ముంచేసింది
- గత ప్రభుత్వ హయాంలో రాజ్యమేలిన రేషన్ మాఫియా
- కాకినాడ పోర్టు అడ్డాగా మాజీ ఎమ్మెల్యే కుటుంబం దోపిడీ
- పేదల పొట్టకొట్టి దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టం
- భవిష్యత్తులో ప్రజా పంపిణీ వ్యవస్థ సమూల ప్రక్షాళన
- స్పష్టం చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ(చైతన్యరథం): దేశంలో ఎక్కడా జరగని విధంగా గత ప్రభుత్వ హయాంలో బియ్యం అక్రమ రవాణా జరిగిందని, కాకినాడ పోర్టును అడ్డాగా మార్చుకొని మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి కుటుంబం భారీ అవినీతికి పాల్పడిందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మాజీ ఎమ్మెల్యే కుటుంబం బియ్యం మాఫియాను పెంచి పోషించిందన్నారు. వారం రోజుల్లో రూ. రూ.159 కోట్లు విలువైన 35,404 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని సీజ్ చేశామని చెప్పారు. పేదల పొట్ట కొట్టి.. కోట్లు దోచుకున్న ఏ ఒక్కరినీ వదిలిపెట్టే ప్రసక్తే లేదని, వ్యవస్థ ప్రక్షాళన జరిగే వరకు తనిఖీలు చేస్తూనే ఉంటామని హెచ్చరించారు. ప్రతి జిల్లాలో తనిఖీలు చేపట్టి బియ్యం మాఫియాను నిర్మూలిస్తామని అన్నారు. గత అరాచక పాలనలో రైతులు చితికిపోయారని, రైతుల నుంచి సేకరించిన ఆహారధాన్యాలకు సకాలంలో బిల్లులు చెల్లించలేదని అన్నారు. రైతుల బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూ.1000 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. గురువారం, విజయవాడ కానూరులోని పౌర సరఫరాలశాఖ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ ఐదేళ్ల దురాగత పాలనలో రైతులు అన్ని విధాలా చితికిపోయారన్నారు. పంట పండించి నలుగురికీ అన్నం పెట్టే రైతుని నిస్సహాయ స్థితిలోకి గతప్రభుత్వం,నాయకులు నెట్టేశారు. ఏటా కన్నీటితో బకాయిల కోసం ఎదురుచూపులు చూసే దుస్థితికి తెచ్చారు.రైతుల వద్ద కొన్న ఆహార ధాన్యాలకు చెల్లించాల్సిన మొత్తం పూర్తిగా బకాయి పెట్టి రైతు ధైర్యం కోల్పోయేలా చేశారని మనోహర్ అన్నారు.

### రూ.36 వేల కోట్లు అప్పులు చేశారు

పౌర సరఫరాల శాఖ కార్పొరేషన్‌ని రూ.36,300 కోట్ల మేర అప్పుల పాలు చేశారు. ఇంత భారీగా అప్పు చేసినా రైతులకు చెల్లింపులు చేయకుండా రూ.1,659 కోట్లు బకాయిలు వదిలేశారు. ఆహార భద్రత కల్పించే పౌరసరఫరాల శాఖను అప్పులపాలు చేశారు. రైతులను ఆదుకోవాల్సింది పోయి బకాయిలు వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనించాలి. రైతుల దగ్గర కొన్న ధాన్యానికి మా ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుంది. విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి వివరించాము. ముఖ్యమంత్రి స్పందించి రైతులను ఆదుకునేందుకు పెద్ద మనసుతో తొలి విడతగా రూ.వెయ్యి కోట్లు ప్రభుత్వం నుంచి మంజూరు చేశారు. మొదట ఈ రూ. వెయ్యి కోట్లు రైతులకి ఇచ్చే ప్రక్రియ ప్రారంభిస్తాం. ముందుగా ధాన్యం ఎవరి వద్ద సేకరించారో గుర్తించి ప్రణాళికాబద్ధంగా బకాయిలు చెల్లిస్తామని మనోహర్ తెలిపారు.

### ఏ జిల్లాకి ఎంత..

పశ్చిమ గోదావరి జిల్లాకు రూ.565.95 కోట్లు, తూర్పుగోదావరి జిల్లాలో రూ.121.96కోట్లు, కోనసీమ



జిల్లాకు రూ.163.59 కోట్లు, కాకినాడ జిల్లాకు రూ.21.92కోట్లు, ఏలూరు జిల్లాకు రూ.19.96కోట్లు, బాపట్ల జిల్లాలో రూ.6.61కోట్ల చొప్పున చెల్లించనున్నాం. ముఖ్యమంత్రి పెద్ద మనసుతో స్పందించబట్టి రైతులకు తక్షణ సాయం అందచేయగలుగుతున్నాం. ఇబ్బందికర పరిస్థితుల్లోనూ రైతు సంక్షేమానికే మా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యం ఇచ్చిన విషయాన్ని గుర్తించాలి. రైతులకి మిగిలిన బకాయిలు కూడా కొద్ది రోజుల్లో చెల్లిస్తాం. దీంతోపాటు మరో రూ.2 వేల కోట్ల బకాయిలు బ్యాంక్ ఆఫ్ బరోడాకి కూడా ఇటీవలే చెల్లించాం. వచ్చే మార్చి 31 నాటికి మరో రూ. 10 వేల కోట్లు బకాయిలు తగ్గించుకునే ప్రయత్నం చేస్తాం. బ్యాంకుల నుంచి కూడా సహాయం కోరుతున్నామని మనోహర్ అన్నారు.

### తూకంలో తేడా వద్దు.. నాణ్యత తగ్గొద్దు

వ్యవస్థలో మార్పు తీసుకురావాలని మేము చేస్తున్న ప్రయత్నంలో ప్రతి ఒక్కరి సహకారం అవసరం. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేసే బియ్యం, నిత్యావసర సరుకులు కచ్చితంగా నాణ్యతతో ప్రజలకు అందే విధంగా చర్యలు చేపట్టబోతున్నాం. తూకంలో తేడా వచ్చినా, సరుకు పక్కదోవ పట్టించాలని చూసినా ఎవర్నీ వదిలే ప్రసక్తే లేదు. ఈ నెల 251 స్టాక్ పాయింట్లలో తనిఖీలు జరిగాయి. జిల్లా యంత్రాంగం కూడా పంపిణీ సక్రమంగా చేస్తున్నారా లేదా చూడాలి. నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి కార్డు దారుడికి బియ్యం చేరవేసే కార్యక్రమం చేపట్టాలి. రాబోయే రోజుల్లో ప్రజా పంపిణీ వ్యవస్థలో మరిన్ని మార్పులు తీసుకువస్తాం. మా ప్రభుత్వం చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో నిజాయితీ ఉంటుంది. పారదర్శకంగా విలువలతో కూడిన రాజకీయాలతో ప్రజలకు మంచి చేసే ఉద్దేశంతో కష్టపడి పని చేస్తున్నాం. వ్యవస్థల్లో ఉన్న వారు కూడా ఆ మార్పు చూపాలి. అంతా నిజాయితీగా పని చేయాలని మనోహర్ అన్నారు.

### ఫుడ్ మాఫియాని ఉపేక్షించం

గత వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా అక్రమ బియ్యం ఎగుమతులపై తనిఖీలు జరిపాము. కాకినాడ పోర్టులో అక్రమంగా నిల్వ చేసిన రూ.159 కోట్ల విలువైన 35,404 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సీజ్ చేశాం. పోర్టు సమీపంలో గోడౌన్లలో ఈ మొత్తం సీజ్ చేశాము. మొదటిసారిగా ఆ గోడౌన్లలోకి అధికారులు వెళ్లి తనిఖీలు చేశారు. ఈ తనిఖీలు రాబోయే రోజుల్లోనూ కొనసాగుతాయి. ఫుడ్ మాఫియాని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. నెల రోజుల్లో మార్పు తీసుకువస్తామని మేము భరోసా ఇస్తున్నాం. కేంద్రం ఇస్తున్న మొత్తం, రాష్ట్ర ప్రభుత్వం కలిపి కిలో బియ్యానికి రూ.45.33కి ఖర్చు చేసి లబ్ధిదారుడికి రూపాయికి అందిస్తుంటే, దాన్ని రూ.7కి కొని స్కాములకు పాల్పడుతున్నారు. ప్రజలు ఈ స్కాముల్లో భాగస్వాములు కావద్దు. ప్రభుత్వం ఇచ్చే కానుకని గౌరవించండి. దోపిడీకి పాల్పడే వారిని ఉపేక్షించే ప్రసక్తే లేదు. కాకినాడ మాజీ ఎమ్మెల్యే కుటుంబం చేసిన అవినీతి మామూలుగా లేదు. రేషన్ మాఫియాని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించారు. ఆ నెట్వర్క్ కట్ చేయాలి. రాబోయే రోజుల్లో కఠిన చర్యలు తీసుకుంటాం. కార్పొరేషన్‌పై రూ.1500 కోట్లు ఆర్థిక భారం పడేలా 9,260 ఎండీయూ (రేషన్ పంపిణీ వాహనాలు) యూనిట్లు కొన్నారు. గత ప్రభుత్వ మూర్ఖపు నిర్ణయంతో కార్పొరేషన్ కి వేల కోట్ల నష్టం వాటిల్లింది. వీటిని కొనసాగించాలా లేదా అన్నది అందరితో ఆలోచించి నిర్ణయం తీసుకుంటామని మనోహర్ చెప్పారు.

# విజయవాడ తూర్పు బైపాస్‌కి త్వరలోనే టెండర్లు

- ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడి
- నగరంలో మరో ఫ్లైఓవర్‌కి గ్రీన్ సిగ్నల్
- పశ్చిమ బైపాస్ పనులు ఆరునెలలో పూర్తి



ఢిల్లీ : విజయవాడ నగర అభివృద్ధికి దోహదపడే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు వరకు ఫ్లైఓవర్ ఏర్పాటుకు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పచ్చ జెండా ఊపినట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన రెండు రోజుల ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమయ్యారు. ఈ భేటీలో రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పలు హైవేల నిర్మాణంపై చర్చించినట్లు చిన్ని తెలియజేశారు. అదే విధంగా విజయవాడ పశ్చిమ బైపాస్‌పై కూడా సమీక్ష జరిగిందని, ఈ పనులు మరో ఆరు నెలల్లో పూర్తి కానున్నట్లు కేశినేని చిన్ని తెలిపారు. అదే విధంగా త్వరలోనే విజయవాడ తూర్పు బైపాస్ రోడ్డుకి సంబంధించి టెండర్లు కూడా పిలుస్తారన్నారు.

గత నెల 29వ తేదీన మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో సీఎం చంద్రబాబు నాయుడిని తాను కలిసి విజయవాడలో పెండింగ్‌లో వున్న హైవే నిర్మాణ పనుల గురించి తెలియజేశానన్నారు. గురువారం కేంద్రమంత్రి గడ్కరీతో భేటీలో ఆ అంశాలను ప్రస్తావించి ఆ పనులకు అనుమతి లభించే విధంగా కృషి చేసిన చంద్రబాబు నాయుడుకి, అనుమతులిచ్చిన కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి కేశినేని చిన్ని కృతజ్ఞతలు తెలిపారు.

# ఏపీలో పెట్టుబడులకు ముందుకొచ్చిన ఎం42 సంస్థ

- అబుదాబికి చెందిన ఎం42కు జినోమిక్స్, పర్యావరణ, మెడ్‌టెక్, బయోటెక్ విభాగాల్లో అపార అనుభవం
- సంస్థ ప్రతినిధులతో మంత్రి సత్యకుమార్ ప్రాథమికస్థాయి సమావేశం
- క్షేత్ర స్థాయిలో సంస్థ ప్రతినిధులు పర్యటించాక మరో సమావేశం
- తుది నివేదిక అనంతరం ఎంఓయూ

అమరావతి(చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు అపారమైన అవకాశాలు, వనరులు ఉన్నాయని అబుదాబికి చెందిన ఎం42 సంస్థ ప్రతినిధులకు వివరించామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్యవిద్యా శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంగళగిరి ఏపీఐఐసీ టవర్స్‌లోని వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో ఎం42 సంస్థ ప్రతినిధులతో గురువారం



మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశమున్న రంగాలపై జినోమిక్స్, పర్యావరణ, మెడ్ టెక్, బయోటెక్ విభాగాల్లో అపారమైన అనుభవమున్న ఎం42 సంస్థతో ప్రాథమికంగా చర్చించామన్నారు. వ్యాపారపరంగా, సేవా పరంగా ఏపీలో ఉన్న అవకాశాల్ని సంస్థ ప్రతినిధులకు వివరించామన్నారు. బల్క్‌డ్రగ్ పార్క్‌ల విషయంలో ఏపీ మొదటి స్థానంలో ఉన్న విషయాన్ని, అలాగే సుమారు 170 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఏపీ మెడ్‌టెక్ జోన్, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన 3 ఎకనమిక్ జోన్లలో పెట్టుబడులు పెట్టేందుకు మెండుగా ఉన్న అవకాశాలపైనా వారితో చర్చించామన్నారు. అమరావతి ప్రాంతంలో హెల్త్ సిటీలో గానీ, ఎంపిక చేసిన 9 మునిసిపాలిటీల్లోని హెల్త్‌హబ్‌లలో కూడా పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని మంత్రి సత్యకుమార్ చెప్పారు. ఆసుపత్రుల నిర్మాణాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఉత్సాహాన్ని కనబర్చడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాల్ని మెరుగుపర్చే సరికొత్త టెక్నాలజీ అయిన జీనోమ్ సీక్వెన్సీ గురించి ఈ సందర్భంగా ప్రస్తావనకు వచ్చిందన్నారు. ఎకనమిక్ కారిడార్లు, మెడ్‌టెక్ జోన్‌లలో ఎం42 ప్రతినిధులు క్షేత్ర స్థాయి పర్యటన చేశాక సంబంధిత అధికారులతో కూలంకషంగా చర్చించిన మీదట తుది నివేదికను అందజేస్తారన్నారు. అన్ని అంశాలపై చర్చించిన తరువాత సంస్థ ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహాయ, సహకారాలు అందజేస్తామని సంస్థ ప్రతినిధులకు చెప్పామన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తామని, అవసరమైన రాయితీల్ని కూడా ఇస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పెట్టుబడిదారులు సానుకూల దృక్పథంతో ఉన్నారన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుపై వారెంతో ఉత్సాహాన్ని కనబర్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాల్ని అందిపుచ్చుకుని పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఎం42 సంస్థ ప్రతినిధులతో జరిగిన సమావేశంలో వైద్యఆరోగ్య శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణ బాబు, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ యన్.యువరాజ్, ఎపిఎంఎస్ఐడిసి ఎం.డి లక్ష్మీ షా పాల్గొన్నారు.

## అమరావతిలో క్యాంపస్ ఏర్పాటు చేస్తాం

- ముందుకొచ్చిన ఎక్స్‌ఎల్ఆర్ఐ సంస్థ
- దేశంలో అత్యుత్తమ మేనేజ్‌మెంట్ సంస్థగా గుర్తింపు
- సీఆర్‌డీఏ భూమి అప్పగించిన వెంటనే పనులు ప్రారంభం

అమరావతి: జగన్ పాలనలో ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి మళ్లీ మంచి రోజులు వస్తున్నాయి. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక అమరావతిపై ప్రత్యేక దృష్టిసారించారు. రాజధాని ప్రాంతంలో ఏపుగా పెరిగిన ముళ్ల చెట్లను తొలగించి, రోడ్లను క్లియర్ చేసి, ఆగిపోయిన పనులను మళ్లీ ప్రారంభించారు. అదే సమయంలో అమరావతిలో పెట్టుబడులకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ క్రమంలో అమరావతికి శుభారంభం పలుకుతూ ఎక్స్‌ఎల్ఆర్ఐ (జేవియర్ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్) అనే సంస్థ ఇక్కడ తమ క్యాంపస్ ఏర్పాటుకు ముందుకొచ్చింది.

దేశంలోని మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌ల్లో ఈసంస్థకు మంచి పేరుంది. అహ్మదాబాద్ ఐఐఎం తర్వాతి స్థానం ఈ సంస్థదే. మేనేజ్‌మెంట్ కోర్సుల్లో తరగతుల నిర్వహణ, శిక్షణలో ఎక్స్‌ఎల్ఆర్ఐకి మంచి పేరుంది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఈ సంస్థకు 50 ఎకరాలు కేటాయించింది. అయితే, తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి పనులకు అడ్డుపడడంతో ఎక్స్ ఎల్ఆర్ఐ పనులు నిలిపివేసి వెనక్కి వెళ్లిపోయింది. మళ్లీ ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి కావడంతో ఇనిస్టిట్యూట్ ఏర్పాటుకు సంస్థ ముందుకు వచ్చింది. కేటాయించిన భూములు అప్పగిస్తే నిర్మాణాలకు సిద్ధంగా ఉన్నట్టు ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఎక్స్‌ఎల్ఆర్ఐకి భూములు అప్పగించేందుకు సీఆర్‌డీఏ సిద్ధమైంది. దాదాపు రూ.250 కోట్ల వ్యయంతో భవనాలను నిర్మించనున్నారు.

## రసవత్తరంగా కడప నగర పాలక సమావేశం

- గతంలో అవినీతిపై చర్యలు ఉంటాయన్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి
- మేయర్‌పై విచారణ జరిపిస్తామని వెల్లడి
- నోరు మెదపని ముగ్గురు వైసీపీ కార్పొరేటర్లు

కడప: నగర పాలక సంస్థ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశం రసవత్తరంగా జరిగింది. ముందుగా కడప ఎమ్మెల్యేగా తొలిసారి సమావేశంలో పాల్గొన్న మాధవిరెడ్డిని కార్పొరేటర్లందరూ రాజకీయాలకు అతీతంగా ఆమెకు సాదరంగా స్వాగతం పలికారు. డిప్యూటీ మేయర్ షేక్ ముంతాజ్ బేగం అధ్యక్షతన సమావేశాన్ని ప్రారంభించారు. కార్పొరేటర్లు వైసీపీకి చెందిన వారైనప్పటికీ పాకా సురేష్, రాచమల్లు బాల స్వామిరెడ్డి తమ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధిని మాట్లాడకుండా ప్రతిపక్ష పాత్ర పోషించారు. అయితే గతంలో జరిగిన నగర అభివృద్ధిపై కమిషనర్ ప్రవీణ్‌చంద్ వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. ఇదే సందర్భంలో మేయర్ ఆధ్వర్యంలో నిధులు దుర్వినియోగం అయినట్లు తమ దృష్టికి వచ్చిందని...దానిపై విచారణ జరిపి వెలికితీస్తామని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి ప్రకటించారు. 2020-21, 2021-2022, 2022-2023 సంవత్సరాలకు చెందిన 14, 15 ఫైనాన్స్ గ్రాంట్ కింద విడుదలైన నిధుల వినియోగం, జరిగిన అభివృద్ధి పనులను ఉద్దేశించి చర్చను లేవనెత్తారు. అంతేకాకుండా నగరంలోని డ్రైనేజీ వ్యవస్థపైనా చర్చ రసవత్తరంగా సాగింది.

### పింఛన్ల పంపిణీకి పిలవలేదన్న టీడీపీ కార్పొరేటర్

వృద్ధులు, వికలాంగుల పింఛన్ల పంపిణీకి తననెందుకు పిలవలేదని 49వ డివిజన్ కార్పొరేటర్ జి.ఉమాదేవి ఎమ్మెల్యేను ప్రశ్నించారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే పిలవడానికి అక్కడ జరిగింది పెళ్లి కాదని... అసలు పిలవాల్సిన అవసరం లేదని చెప్పారు. దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం ఎక్కువ అవుతుందన్న ఉద్దేశంతో కమిషనర్ జోక్యం చేసుకుని సమావేశంలో చర్చించాల్సిన అంశాలను చెప్పాలని సూచించారు.నగర అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తామని కార్పొరేటర్లు తెలిపారు. కడప నగరానికి ప్రత్యేక స్థానం తీసు కొచ్చేందుకు కృషిచేస్తామని ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఈసమావేశంలో కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్యరెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ బండి నిత్యానందరెడ్డి, వివిధ శాఖల అధికారులు, ఇంజనీర్లు, కార్పొరేటర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దస్త్రాల దహనంపై విచారణకు ఆదేశం

- ఘటనపై ప్రభుత్వం సీరియస్
- బాధ్యులపై కఠిన చర్యలకు రంగం సిద్ధం
- ఫైళ్లపై పెద్దిరెడ్డి, సమీర్‌శర్మ ఫొటోలు
- గత ప్రభుత్వ సీఎంవో లేఖలు లభ్యం
- సమీర్‌శర్మ సూచనతో కాల్చినట్లు చెబుతున్న డ్రైవర్
- పెద్దిరెడ్డి అనుచరులు, అప్పటి ఓఎస్డీల ఆదేశాలతోనే దహనం
- ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చిన అధికారులు
- కాలుష్య నియంత్రణ మండలి అధికారుల పాత్రపైనా దర్యాప్తు
- అక్రమాలు బయటపడతాయనే సాక్ష్యాలు ధ్వంసం చేసే యత్నం
- దస్త్రాలు పెద్దిరెడ్డి హయాంలో ఒప్పందాలు, అనుమతుల పత్రాలేనా?
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ బాలాజీ, ఎస్పీ నయీం అస్మీ

విజయవాడ: నగర శివారులోని విజయవాడ - అవనిగడ్డ కరకట్టపై కృష్ణానది కరకట్టపై బుధవారం రాత్రి రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి, ప్రణాళిక శాఖల దస్త్రాలను బస్తాల కొద్దీ కారులో తీసుకెళ్లి తగులబెట్టిన ఉదంతంపై పూర్తిస్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశించింది.రాత్రివేళ రహస్యంగా ప్రభుత్వ వాహనంలో తరలించితగులబెట్టడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కాగితాలతో పాటు హార్డ్ డిస్కులు,గుర్తింపు కార్డులు కూడా ఉండటంతో కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. దహనం చేసిన దస్త్రాల్లో ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థకు చెందిన ఫైళ్లు కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దస్త్రాలపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ సమీర్‌శర్మ ఫొటోలు ఉండడంతో పాటు సీఎంఓ లేఖలు ఉండటాన్ని చూసి వెంటనే పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్‌కు సమాచారం అందించారు. ఆయన కాలిపోయిన దస్త్రాలను పరిశీలించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఈ ఘటనపై పూర్తిస్థాయి విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. దహనమైన డాక్యుమెంట్లపై సమీర్‌శర్మ పేరు కూడా ఉంది. సమీర్‌శర్మ సూచనలతో దస్త్రాలు తీసుకొచ్చి తగలబెట్టినట్లు ఇన్నోవా డ్రైవర్ నాగరాజు చెబుతున్నారు. ఫైళ్ల దహనం గురించి తెలియగానే కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, ఎస్పీ నయీం అస్మీ ఘటనా స్థలానికి వచ్చారు. పోలీసు పికెట్‌ను ఏర్పాటు చేశారు. కాగితాలు చాలా వరకు గుర్తు పట్టలేని రీతిలో కాలిపోవడంతో వాటిని బయటకు తీసుకొచ్చేందుకు అవకాశం లేకుండా పోయింది. కారును టీడీపీ శ్రేణులు వెంబడిరచడంతో మరి కొన్ని ఫైళ్లను వేరే ప్రాంతాల్లో పడవేసి ఉంటారని అనుమానిస్తున్నారు. హార్డ్ డిస్క్‌లతో పాటు వీహెచ్‌ఎస్ క్యాసెట్లు కూడా మంటల్లో దగ్ధమయ్యాయి.

### సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు

మంత్రిగా పెద్దిరెడ్డి హయాంలో 2022-2023 సంవత్సరాలలో చేసిన ఒప్పందాలు, ఇచ్చిన అనుమతుల పత్రాలు దగ్ధంచేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పెద్దిరెడ్డి అనుచరులతో పాటు, ఓఎస్డీలుగా పనిచేసిన అధికారుల ఆదేశాలతోనే డ్రైవర్ నాగరాజు ఈ పని చేసినట్లు ప్రాథమికంగా అధికారులు ఓ నిర్ధారణకు వచ్చారు. సీఎంఓ లో పనిచేసిన ముత్యాలరాజు వద్ద ఓఎస్డీ సాయి గంగాధర్, కాలుష్య నియంత్రణ మండలి మాజీ ఛైర్మన్ సమీర్‌శర్మ వద్ద ఓఎస్డీగా చేసిన రామారావు, సెక్షన్ హెడ్ శ్రీనివాస్ పాత్రలపై అధికారులు విచారణ చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంపై శాఖాపరంగా అంతర్గత విచారణ జరుగుతోంది. ఫైళ్లు తగలబెట్టిన ఘటనలో భాగస్వాములు అయిన వారిపై చర్యలు తీసుకుంటామని మంత్రి కొల్లు రవీంద్ర కూడా ప్రకటించారు. ఇదిలా ఉంటే వైసీపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయింది కాబట్టే అక్రమాల గుట్టు బయటకొస్తుందనే భయంతోనే సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నాలు చేసిందని టీడీపీ ఆరోపించింది.

### ఈవీఎం ధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన..

# పిన్నెల్లికి జగన్ వంత పాడడం సిగ్గుచేటు

**- మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి విమర్శ**

అమరావతి(చైతన్యరథం): పోలింగ్ రోజు దౌర్జన్యంగా పోలింగ్ బూత్‌లోకి చొరబడి ఈవీఎంను పగలగొట్టి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జగన్‌రెడ్డి వంతపాడడం సిగ్గుచేటని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి మండిపడ్డారు. గురువారం నాడు ఆయన ఒంగోలులో విలేకరులతో మాట్లాడుతూ గత 5ఏళ్ల వైసీపీ పాలనలో జగన్‌రెడ్డి అండ చూసుకుని వైసీపీ ఎమ్మెల్యేలు నాయకులు లెక్కలేనన్ని అరాచకాలు అక్రమాలు, దౌర్జన్యాలు చేశారని అందుకే ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించారన్నారు. మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఐదేళ్లపాటు మాచర్ల నియోజకవర్గంలో మారణహోమం సృష్టించారన్నారు.

టీడీపీ బీసీ నాయకుడు తోట చంద్రయ్యను నడిరోడ్డుపై గొంతు కోసి చంపారని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మాచర్లకు వెళ్ళిన మా పార్టీ నేతలు బొండా ఉమామహేశ్వరరావు బుద్ధా వెంకన్నలపై బహిరంగంగా హత్యాయత్నానికి పాల్పడినా ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పిన్నెల్లి చేసిన అరాచకాలకు నెల్లూరు జైల్లో కాదు తీహార్ జైల్లో వేసినా సరిపోదన్నారు. అలాంటి వ్యక్తిని జగన్ వెనకేసుకు రావడం అంటే నేరస్తుల్ని ప్రోత్సహించడమేనన్నారు. ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినా జగన్ మాత్రం తన బుద్ధి మార్చుకోలేదన్నారు. జగన్ తీరు మార్చుకోకుంటే వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో వైసీపీ ఖాళీ అవ్వడం ఖాయమని మంత్రి అన్నారు.



## కుప్పం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అందిన 600 వినతులు..

- రెవిన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించండి
- అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను చేరవేయండి
- జిల్లా కలెక్టర్



కుప్పం: రెవిన్యూ సంబంధిత ఫిర్యాదులను సంబంధిత మండలాల తహశీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి కుప్పం ఎంపిడి ఓ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేసీ పి.శ్రీనివాసులు, డ్వామా, డీఆర్డీఏ పీడీ లు ఎన్.రాజశేఖర్,తులసి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 600వినతులు అందగా అందులో అత్యధికంగా 436 రెవిన్యూ సంబంధిత వినతులు అందాయని అన్నారు. రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను సంబంధిత తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని అన్నారు. ప్రజలకు అందించే వివిధ సామాజిక పెన్షన్‌లకు అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్ మంజూరుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వినతులు సమర్పించిన లబ్ధిదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమానికి డిఎల్‌డిఓ రవికుమార్, సిపి ఓ సాంబశివరెడ్డి, కుప్పం ఆర్‌డిఓ శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ, మండలస్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బాలికపై లైంగిక వేధింపుల కేసులో వైసీపీ మాజీ ఎమ్మెల్యే సుధాకర్ అరెస్ట్

కర్నూలు: వైసీపీ నేత, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. గతంలో తన ఇంట్లో పనిచేసే బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారన్న ఆరోపణల నేపథ్యంలో ఆయనపై కేసు నమోదైంది. ఈ కేసులో భాగంగా గురువారం కర్నూలు లోని నివాసంలో పోలీసులు సుధాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం సుధాకర్‌ను వైద్యపరీక్షల కోసం ఆస్పత్రికి తరలించారు. సుధాకర్ తన ఇంట్లో పనిచేసే బాలికతో గతంలో అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించిన ఓ వీడియో ఎన్నికల సమయంలో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ ఘటనపై ఇటీవల పోలీసులు సుధాకర్‌పై పోక్సో చట్టం కింద కేసునమోదు చేశారు. తాజాగా అరెస్ట్ చేశారు.



ఇదిలా ఉంటే.. సుధాకర్ 2019 ఎన్నికల్లో వైసీపీ తరఫున కర్నూలు జిల్లా కోడుమూరు నియోజకవర్గం నుంచి పోటీచేసి విజయం సాధించారు. అయితే, 2024 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఆయన స్థానంలో మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ సోదరుడు సతీష్‌కు టికెట్ దక్కింది.

చైతన్యరథం

# ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరాని వ్యక్తి జగన్ రెడ్డి

**- వైసీపీ అధినేతపై మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు మండిపాటు**



చిలకలూరిపేట (చైతన్యరథం): ఇటీవలి ఎన్నికల పోలింగ్‌లో ఈవీఎం ధ్వంసం చేసి, అడ్డొచ్చిన వారి నెత్తి పగలగొట్టిన నేరానికి జైలుకు వెళ్లిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వెనకేసుకొస్తూ వైసీపీ అధినేత జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై టీడీపీ ఎమ్మెల్యే, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఓడిపోయిన తర్వాత మొదటిసారి బయటకు వస్తునే జైలుతో తన యాత్రలు ప్రారంభించడం, అది కూడా డాన్ పరామర్శతో తన ఓదార్పులకు శ్రీకారం చుట్టడం బట్టే అతడి విపరీత మనస్తత్వాన్ని మరోసారి ప్రజల ముందు జగన్ బయటపెట్టుకున్నాడని ఎద్దేవా చేశారు. ఎన్నికల క్రతువులో అత్యంత కీలకమైన ఈవీఎంను పగలగొట్టింది కాక, అదేదో ఘనకార్యంలా మాట్లాడడం చూస్తుంటే జగన్ అసలు ప్రజాస్వామ్యానికి ఏమాత్రం పనికిరాని వ్యక్తిలా కనిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయిదేళ్లు అధికారమే అండగా మాచర్ల, పల్నాడు ప్రాంతంలో పిన్నెల్లిసోదరులు చేసిన దారుణాలు, అవినీతి, అక్రమాలపై లోకం కోడైకూస్తున్నా వాళ్లేదో అమాయక చక్రవర్తులు, అన్యాయంగా కేసులు పెట్టారని మాట్లాడడం అత్యంత హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజల్ని బెదిరించడం, దాడులు చేయడం, హత్యలు, ఖనిజవనరుల లూటీపై పిన్నెల్లి చేసిన నేరాలన్ని రుజువైతే జీవితకాలం అతడు జైల్లోనే గడపాల్సి వస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం నిజంగా వేధించాలనో, కక్ష సాధించాలనో అనుకుంటే ఈపాటికే ఒక్క వైసీపీ నాయకుడు కూడా బయట తిరిగే పరిస్థితి ఉండదని, జైళ్లన్నీ కిక్కిరి ఉండేవన్నారు. కానీ విశాల దృక్పథం, రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ కోసం ఆలోచిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అలాంటి వాటికి దూరంగా ఉండాలని ఇప్పటికే అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు గుర్తుచేశారు. ఏ రౌడీయిజం, గూండాయిజం, అరాచకాల్ని ప్రజలు తిరస్కరించారో కూడా గ్రహించకుండా జైలుతోనే తన మలివిడత ప్రయాణం మొదలు పెట్టడం దురదృష్టకర సంఘ టనగా అభివర్ణించారు. మాటల్లో మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్న ఇదే జగన్ అండ్ కో పీసీబీ ఫైల్స్ దగ్ధం, ఇన్నర్‌రింగ్ రోడ్ ఫైల్స్ కాల్చివేత సహా మరెన్నో విభాగాల్లో ఆధారాల మాయం , ధ్వంసం ద్వారా తమ భయాన్ని బయట పెట్టుకుంటున్నారన్నారు. వారు ఎన్ని చేసినా అయిదేళ్లుగా చేసిన పాపాలకు వైసీపీ నాయకులు, వారికి తోడుగా నిలిచిన దారి తప్పిన అధికారులు ఎవరూ తప్పించుకోలేరని పుల్లారావు హెచ్చరించారు.

# బడుగు బలహీవర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా

**- టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వీ.బి రాజేంద్రప్రసాద్**

విజయవాడ (చైతన్యరథం): వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలను ఉయ్యూరు పట్టణంలో మాజీ కౌన్సిలర్ వంగవీటి శ్రీనివాస్ ప్రసాద్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.వీ.బీ రాజేంద్రప్రసాద్, పెనమలూరు శాసనసభ్యులు బోడే ప్రసాద్ ముఖ్యఅతిదులుగా పాల్గొన్నారు. తొలుత రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనతరం పెద్ద వంతెన సెంటర్‌లోని రంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రంగా అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ... రంగా తన తుదిశ్వాస వరకు పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిలిదారని ఆయన చనిపోయి 36 సంవత్సరాలు గడిచినా గానీ ఇప్పటికీ ప్రజల్లో అభిమానాన్ని సంపాదించుకున్న వ్యక్తి రంగాని అన్నారు. ప్రజల కోసం ధైర్యంగా నిలబడడం వల్లనే ఈ రోజుకి కూడా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ఉండి పోయారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో రాధా రంగా మిత్రమండలి నాయకులు చెన్నుపాటి శ్రీనివాసరావు, జనసేన సమన్వయకర్త ముప్పా రాజా, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# జగన్‌రెడ్డి ఇక జైలుకే!

**- వైసీపీ చేసిన పాపాలే వారిని వెంటాడుతున్నాయి**

**- జగన్ వ్యాఖ్యలపై టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపాటు**



అమరావతి (చైతన్యరథం): జగన్ రెడ్డి ఇక జైలుకు పోయే సమయం దగ్గరపడిందని, గత ఐదేళ్లలో చేసిన దుర్మార్గాలు, పాపాలే వారిని వెంటాడుతున్నాయని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ మండిపడ్డారు. అమరావతిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... జగన్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని, ఈవీఎం ధ్వంసం చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన పిన్నెల్లికి వంత పాడుతూ జగన్ మాట్లాడటం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఐదేళ్లలో వైసీపీ నేతలు లెక్కలేనన్ని అరాచకాలు చేశారని, వైసీపీ నేతలు జైలుపాలు కావడానికి కారణం జగనేనన్నారు. పిన్నెల్లి పాపాలకు నెల్లూరు జైలు కాదు తీహార్ జైల్లో వేయాలని, దాడులు గురించి జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ కార్యకర్తలపై జరిగిన దాడులు జగన్ కు కనపడలేదా? అని ప్రశ్నించారు. మూలాఖత్ ముసిగినా మానవతా దృక్పథంతో జగన్ కు అనుమతి ఇచ్చారని, జైలు నుంచి బయటకు వచ్చిక జగన్ మాట్లాడిన తీరు అత్యంత దారుణమన్నారు. గతంలో నోటికొచ్చినట్లు అబద్ధాలు చెప్పబట్టే జగన్ పార్టీకి ప్రజలు 11 సీట్లు మాత్రమే ఇచ్చారని, ఇదేవిధంగా మాట్లాడితే భవిష్యత్తులో ఆ 11 సీట్లు కూడా రావని అన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఎస్సీ బీసీ మైనారిటీ ఎస్టీలకు రక్షణ కరువైందని. వారిపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపినప్పుడు జగన్ ఎందుకు మాట్లాడలేదని పాతర్ల రమేష్ ప్రశ్నించారు.

# నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నిరందిస్తాను

**- నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు**



నరసరావుపేట (చైతన్యరథం): నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యత తాను తీసుకుంటానని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసే పనుల కంటే జేబులు నింపుకోడానికే అధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. నియోజకవర్గంలో కాలువలను అధికారులతో కలిసి పరిశీలించారు. కాలువలో తూడు గడ్డి, పిచ్చి మొక్కలు పెరిగి నీరు పారె పరిస్థితి లేకుండా పోయినా అధికారులకు పట్టించుకోలేదన్నారు. మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా పాలన వచ్చిందని, ఇకపై ప్రతి ఎకరాకు నీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటానని అన్నారు. ప్రతి ఎకరాకు నీరిచ్చి నియోజకవర్గాన్ని శశ్య శ్యామలం చేసి చూపిస్తానని ఎమ్మెల్యే చదలవాడ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డి.ఈ ఉమ,జె.ఈలు,టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులు

**- నెలరోజుల్లోనే ప్రజాభ్యుదయ పాలనకు శ్రీకారం**

**- మార్పును స్పష్టంగా గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు**

**- అనుభవం, చిత్తశుద్ధి, పట్టుదల ఉన్న నాయకుడు చంద్రబాబు**

**- వెల్లడించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): విధ్వంసం నుంచి వికాశం వైపుగా రాష్ట్రాభివృద్ధి పరుగులు తీస్తుందని, ఎన్నికల ఫలితాలు వెలువడిన నెలరోజుల్లోనే కూటమి ప్రభుత్వం ప్రజాభ్యుదయ పాలనకు శ్రీకారం చుట్టిందని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ప్రజలు అపూర్వ మద్దతు తెలిపారని, కూటమి నాయకత్వంపై ప్రజలు పెట్టుకొన్న నమ్మకానికి అనుగుణంగా ప్రజాభ్యుదయ పాలన ప్రారంభం అయిందని అన్నారు. సరికొత్త అధ్యాయంతో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలుకు ఐదు సంతకాలతో శ్రీకారం చుట్టడం కూటమి ప్రభుత్వ విశ్వసనీయతకు నిలువుటద్దమని మోహనకృష్ణ స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వ పాలనలో నేటితో నెల రోజులు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా గురువారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మోహనకృష్ణ మాట్లాడుతూ... 'ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు బాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ఐదు తొలి సంతకాలు చేశారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 పోస్టులు భర్తీకి నోటిఫికేషన్, ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు, రూ.3 వేల పెన్షన్ రూ.4 వేల పెంపుతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు కలిపి మొత్తం రూ.7 వేలు అందజేత, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణనపై శిక్షణ వంటి అంశాలకు మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయం. చంద్రబాబు సంక్షేమ పథకాలు వెనక ఉన్నది జనాకర్షణ వ్యూహం కాదు. గత ఐదేళ్లు జగన్ పాలనలో దగా పడ్డ మధ్య తరగతి ప్రజలు, అట్టడుగు ప్రజలు వారి జీవితాల్లో వెలుగులు పూయించడమే లక్ష్యంగా దళితులు, పేదలు, రైతులు, మహిళలు, కార్మికులు ఇలా అన్నివర్గాల జీవనాన్ని గుణాత్మకంగా మార్చే బృహత్తర లక్ష్యసాధన కోసం విలక్షణమైన ఎన్నో సామాజిక పథకాలకు చంద్రబాబు శ్రీకారం చుట్టబోతున్నారు. అభివృద్ధి ఎంత ముఖ్యమో ప్రజా సంక్షేమం కూడా అంతే ముఖ్యమని గ్రహించి... జన సంక్షేమాన్ని కాంక్షించకుండా జరిగేది అసలు అభివృద్ధే కాదని, ప్రగతికి నిజమైన జన సంక్షేమమేనని సీఎం చంద్రబాబు నిరూపించబోతున్నారు. ఏయే వర్గాలకు ఏయే సంక్షేమ పథకాలు అవసరమో అన్నింటినీ గుర్తించి వాటిని దశల వారిగా పారదర్శకంగా అమలుచేసి శ్రేయోరాజ్య స్ఫూర్తిని చాటనున్నారు. హామీలు ఎలా అమలు చేస్తారంటూ వైసీపీ నాయకులు సన్నాయి నొక్కులు నొక్కారు. కానీ అధికారం చేపట్టిన నెలరోజుల లోపే ఇచ్చిన హామీలు అమలుకు కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్తున్నారు. చంద్రబాబునాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడం సాధ్యం కాదని వైసీపీ నాయకుల వింత వాదనలు చేస్తున్నారు. కానీ అనుభవం, చిత్తశుద్ధి, పట్టుదల ఉన్న సీఎం చంద్రబాబు మాత్రం తానేంటో నిరూపిస్తూ రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధిలో ముందుకు తీసుకుపోతున్నారు.' అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.



ఏపీ మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు

## ఘనంగా వంగవీటి రంగా జయంతి

**- వేడుకల్లో పాల్గొన్న గద్దె రామ్మోహన్**



విజయవాడ తూర్పు (చైతన్యరథం): నియోజకవర్గంలో గురువారం ఉదయం 8వ డివిజన్ అమ్మాకళ్యాణమండపం వద్ద జనసేన పార్టీ డివిజన్ అధ్యక్షులు మట్టా వివేక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వంగవీటి మోహనరంగా 77వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ముఖ్యఅతిథిగా హాజరై రంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని 500 మందికి అన్నదానం చేశారు. వంగవీటి రంగా పేదల కోసం చేసిన మంచి పనులు, పోరాటాలపై ప్రసంగించారు. మోహనరంగా పేద ప్రజల పక్షాన పోరాటాలు చేశారని, అందువల్లే ఆయన మరణించి 36 సంవత్సరాలు దాటినా ప్రజల గుండెల్లో ఆరాధ్య దైవంగా మిగిలిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన డివిజన్ అధ్యక్షులు మట్టా వివేక్, భోగాది అనీల్ కుమార్, మల్లెల రామకృష్ణ, పాలంకి రామారావు, నాగుల్ మీరా, నారు రామారావు, పొట్లూరి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వినుకొండలో ఘనంగా అల్లూరి, కొనిజేటి, వంగవీటి జయంతి వేడుకలు

**- నివాలర్పించిన టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు**

వినుకొండ (చైతన్యరథం): స్వాతంత్ర సమరయోధులు, మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు ప్రభుత్వ ఆదేశాల మేరకు వినుకొండ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ కమిషనర్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరై అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నేటి యువత అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో ముందుకు నడవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ దస్తగిరి, మునిసిపల్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మాజీ సీఎం కొనిజేటి, వంగవీటి జయంతి వేడుకలు..**

మాజీ సీఎం కొణిజేటి రోశయ్య, వంగవీటి మోహనరంగా జయంతి వేడుకలను వినుకొండ పట్టణంలోని టిడిపి కార్యాలయంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు,



మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జున రావు, టీడీపీ నాయకులు పాల్గొని కొనిజేటి రోశయ్య, వంగవీటి మోహనరంగా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మార్కాపురం రోడ్డులోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి, నరసరావుపేట రోడ్డులోని కొనిజేటి రోశయ్య విగ్రహానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి స్ఫూర్తిని కొనియాడారు.

## మనమందరం ప్రజాసేవకులం... ప్రజల కోసం పని చేద్దాం



**- ఎమ్మెల్యే పులివర్తి నాని**

**- తిరుపతి రూరల్ మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**

చంద్రగిరి (చైతన్యరథం): అధికారులు నాయకులు అందరం ప్రజాసేవకులమని, ప్రజల కోసం అందరూ కలిసి కట్టుగా పని చేద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. నియోజకవర్గం,తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో గురువారం సమావేశమై అందరినీ పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. అధికారులు ఎమ్మెల్యే పులివర్తి నానికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ప్రవర్తించిన తీరును అధికారులు అందరూ మార్చుకోవాలని అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు తగిన గౌరవం ఇవ్వాలని వారిని ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి పూనుకో వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అశ్రద్ధ చూపిన, మండల ప్రజలను ఇబ్బంది పెట్టిన సహించబోమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఎవరి వలన అయినా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొని రావచ్చన్నారు. ఉపాధి హామీ పనులలో పెద్ద సంఖ్యలో అవినీతి జరిగినట్లు ఫిర్యాదులు అందుతున్నాయని అన్ని విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి అధికారులు అందరూ సహకరించాలన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ వారికి ప్రభుత్వం పైన నమ్మకం కలిగించాలన్నారు. మండల అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## కులమత బేధం లేని మహనీయుడు వంగవీటి రంగా

**- శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**



నందిగామ టౌన్ (చైతన్యరథం) : నందిగామ పట్టణం అనాసాగరం గ్రామం నందు గురువారం నాడు ఎన్డీఏ కూటమినేతలతో కలిసి స్వర్గీయ వంగవీటి రంగా జయంతి వేడుకల్లో శాసనసభ్యులు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి.. ఆమె మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేద ప్రజల కోసం తన ప్రాణాలు అర్పించిన మహానుభావుడు వంగవీటి రంగా అని అన్నారు. ఆ తరానికి ధైర్యం, ఈ తరానికి మార్గదర్శం, రేపటి తరానికి ఆదర్శం, బడుగు బలహీన వర్గాల అశా జ్యోతి బెజవాడ బెబ్బులి స్వర్గీయ వంగవీటి మోహన రంగా అని ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య తెలియజేశారు.

## మాస్ నాయకత్వానికి నిలువెత్తు రూపం వంగవీటి రంగా

**- ఆయన ఆశయస్ఫూర్తిని నిలబెట్టేందుకు మేమంతా సిద్ధం**

**- 'వంగవీటి' జయంతి వేడుకలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ**

దర్శి (చైతన్యరథం): మాస్ లీడర్ అనే మాటకి కటౌట్ కట్టి నిలబెడితే దాని పేరే వంగవీటి మోహనరంగా... రాజకీయాల్లో పెను సంచలనంగా నిలిచిన నాయకుడు ఆయనంటూ దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ లలిత్ సాగర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన్ రంగా 77వ జయంతి సందర్భంగా గురువారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ ఛైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య ఉన్నారు. ఆయనను స్మరించుకుంటూ ఆమె ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగిస్తూ వంగవీటి రాధ కుటుంబంతో తమ కుటుంబానికెంతో అనుబంధం ఉందన్నారు. కనుకనే, ఇటీవల తన ఎన్నికల ప్రచారంలో రంగా తనయుడు వంగవీటి రాధా హాజరైనట్లు గుర్తు చేశారు. యువత నాయకత్వాన్ని చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని, అది సుఖానికైనా కష్టానికైనా వెనుకాడరాదని తెలియజేసిన నాయకుడు వంగవీటి మోహనరంగా అని అన్నారు. ఒక సీఎం, పీఎం కాకున్నా రాష్ట్ర వ్యాప్తంగా విగ్రహాలు ఉన్న ఏకైక నేత, జైలు గోడల మధ్య నిలబడి... ఇండియాలో శాసనసభ్యుడిగా గెలిచిన ఏకైక దమ్మున్న నాయకుడు వంగవీటి రంగా అని గుర్తుచేశారు. పేదలు, బడు బలహీనవర్గాలకు అండగా నిలిచి బెజవాడ బెబ్బులిగా పేరొందిన వంగవీటి మోహనరంగా నాయకత్వ చరిత్ర మాలాంటి యువ రాజకీయవేత్తలకు



పాఠంలాంటిదన్నారు. అయనేమీ కులాన్ని నమ్ముకున్న వ్యక్తి కాదుని.. తన గుణాన్ని నమ్ముకున్న వ్యక్తి కనుకే వంగవీటి మోహన రంగా చరిత్ర ఆదర్శనీయంగా మారిందన్నారు. వారి తుది శ్వాస వరకు, పేదల పక్షాన నిలబడి ఆఖరి రక్తపు బొట్టు వరకు పేదల అభ్యున్నతే ధ్యేయంగా జీవించినటువంటి మహానాయకుడు అని అన్నారు. వంగవీటి మోహన రంగా చివరి కోరిక.. కాపులకు రాజ్యాధికారం దక్కాలి అని కోరుకున్నారు కనుకనే వారి ఆశయాలు భావాలను గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మన డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ బాబు, ముందుకి తీసుకుని వెళ్తున్నారని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి పేదోడి గుండెలో ఇంకా బ్రతికే ఉన్న వంగవీటి వ్యక్తి కాదు ఒక మహా శక్తిగా.. వారిని స్ఫూర్తిగా తీసుకొని దర్శి నియోజకవర్గ అభివృద్ధికి నా శాయశక్తులా శ్రమించేందుకు సిద్ధంగా ఉన్నానని గొట్టిపాటి లక్ష్మీ స్పష్టం చేశారు.

## పేదల హృదయాల్లో ఎప్పటికీ నిలిచే రూపం వంగవీటి

**- గుంటూరులో వంగవీటి 77వ జయంతి**

**- పాల్గొన్న నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్**



గుంటూరు (చైతన్యరథం): పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి వంగవీటి మోహన రంగా ఎనలేని కృషి చేశారని తెలుగుదేశంపార్టీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ అన్నారు. వంగవీటి మోహన రంగా 77వ జయంతిని పురస్కరించుకొని గుంటూరు నగరంలో కొత్తపేట శనక్కాయల ఫ్యాక్టరీ, నెహ్రూనగర్, నగరంపాలెం 3 బొమ్మల సెంటర్లలలోని వంగవీటి మోహన రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ... కుల, మత రాజకీయాలకు అతీతమైన నాయకుడని కొనియాడారు. రంగా ఆశయాల సాధన కోసం కృషి చేస్తామన్నారు. రంగా పేద ప్రజల ఆశాజ్యోతి అని, ఆయన జీవితం అంతా పేదల కోసం అంకితం చేశారన్నారు. అందుకే కులమతాలకు అతీతంగా అందరి మనసుల్లో రంగా నిలిచిపోయారని కొనియాడారు. పేదల అభ్యున్నతి కోసం ప్రజా పోరాటాలు చేసిన వంగవీటి రంగాను ఆదర్శంగా తీసుకుని నేటి యువత పనిచేయాలని అన్నారు. వంగవీటి మోహన రంగా అనే వ్యక్తి ఒక కులానికో, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని ఆయన ఒకశక్తి అని అన్నారు. పేదలకు అండగా నిలిచేతత్వమే ఆయనకు ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించిపెట్టిందన్నారు.

# ద్వారంపూడి అండతో చెలరేగిన మాఫియా

**- ద్వారంపూడి అవినీతితో పోర్టు కార్మికుల జీవితాలు చీకటి మయం**
**- పోర్టును పరిశీలించిన ఎమ్మెల్యే వనమాడి కొండబాబు**



కాకినాడ (చైతన్యరథం): మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి దురాగతంతో కాకినాడ పోర్టు గుడ్ విల్ దెబ్బ తినడమే కాకుండా పోర్టుపై ఆధారపడి జీవిస్తున్న 20 వేల మంది పోర్టు కార్మికుల జీవితాలు చీకటి మయంలో పడిందని, భార్జీ ఓనర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ వ్యాపారులు దారుణంగా నష్టపోయే పరిస్థితి కాకినాడ పోర్టులో నెలకొందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఆరోపించారు. గురువారం కొండబాబు ఛాంబర్ ప్రతినిధులు బార్జ్ ఓనర్స్ తో కలిసి పోర్టు ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండబాబు మీడియాతో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి స్వార్ధ ప్రయోజనం కోసం అక్రమ వ్యాపారాల కోసం కాకినాడ పోర్టును అడ్డాగా చేసుకుని దోచుకోవడం జరిగిందని, వైసిపి ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ద్వారంపూడి చేసిన అక్రమాల ఫలితంగా కాకినాడ పోర్ట్ కి భారీ నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. పోర్టులు అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేస్తే, వైకాపా ప్రభుత్వం వచ్చిన తరువాత కాకినాడ పోర్టు భూములను తాకట్టు పెట్టి వచ్చిన సొమ్ములు వాటాల రూపంలో పంచుకున్నారని, ద్వారంపూడి అనుచరుడు షాన్ మేరైన్ అధినేత అలీషా 3100 స్కర్ యార్డ్ భూమిని లీజ్ కు తీసుకుని సుమారు 6000 వెల స్కెర్ యార్డు భూమిని ఆక్రమించుకుని అక్రమ వ్యాపారం చేస్తున్నా అధికార యంత్రాంగం నిద్రలో నటి ంచిందని తెలిపారు. కేవలం ద్వారంపూడి అండ చూసుకుని పోర్టులో అన్యాయం, అక్రమాలు హద్దు మీరిపోయాయాని అన్నారు. వాటాల పంపకాల కోసం ఒక పనిని రెండుసార్లు ప్రారంభోత్సవాలు చేసి డ్రెడ్జింగ్ పేరుతో కోట్లు నొక్కేసి అరకోరగా పూర్తి చేసినా పోర్టు అధికారి నోరు మెదపక పోవడం వెనుక ద్వారంపూడి హస్తం ఉందని తెలిపారు. తీరా డ్రెడ్జింగ్ పూర్తి చేసి నాలుగు నెలలు కాకపోయినా సముద్రంలో ఇసుకమేటలు తగిలి భార్జిల కార్యకలాపాలకు ఇబ్బంది కలుగు తుందని అన్నారు. తక్షణమే కాకినాడ పోర్టులో జరుగుతున్న చట్ట వ్యతిరేక పనులపై పోర్టు అధికారి జోక్యం చేసుకుని ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవాలని లేని పక్షంలో మొత్తం లీజు వసూలు చేయాలని ఆదేశించ్చారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు బిపిఎల్ బాబు, డాక్టర్ రామ్మూర్తి, పెనుపోతు సూర్యారావు, సంఘాన్ని సత్తిబాబు, మద్దు విజయ్, కర్రీ భద్రరావు, మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్ తదితరులు ఉన్నారు.

# అమరావతి నిర్మాణానికి టీడీపీ నేతల ఆర్థిక సాయం

**- ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు అందించిన నాయకులు**
**- టీడీపీ నాయకుల్ని అభినందించిన పరిటాల సునీత**



రాప్తాడు (చైతన్యరథం): ఏపీ కలల రాజధాని అమరావతి నిర్మాణానికి టీడీపీ నాయకులు ఆర్థిక సాయం అందించారు. మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకి వారు ఈ సాయం అందించారు. చెన్నేకొత్తపల్లి, అనంతపురం రూరల్ మండలానికి చెందినవారు 40వేల రూపాయల్ని అమరావతి నిర్మాణం కోసం ఇచ్చారు. అనంతపురంలోని క్యాంపు కార్యాలయానికి వచ్చి.. పరిటాల సునీతకు ఈసాయం అందించారు. వీరిని పరిటాల సునీత అభినందించారు. జగన్ ఏపీ ప్రజలకు గతంలో రాజధాని లేకుండా చేశారని.. ఇప్పుడు చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ మనకు అద్భుతమైన రాజధాని నిర్మాణమవుతుందన్నారు. ఇప్పటికే ఈ రాజధాని నిర్మాణం కోసం ఎంతో మంది సాయం చేస్తున్నారని.. ఇది అభినందనీయమన్నారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఏ.పి.ఎం.ఐ.పి పిడి సుదర్శన్, మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సత్యసాయి జిల్లా కన్వీనర్, నసనకోట, పేరూరు, గుండుమల గురుకుల విద్యాలయాల ప్రిన్సిపాల్స్ గౌరవపూర్వకంగా పరిటాల సునీతను కలవడం జరిగింది.

# ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయినా బుద్ధి మార్చుకోని జగన్‌రెడ్డి

**- ప్రజా తీర్పును గౌరవించకుండా సీఎం చంద్రబాబుపై పిల్లి శాపనార్థాలా?**
**- మండిపడ్డ మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు**




అమరావతి (చైతన్యరథం): ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయినా జగన్‌రెడ్డి బుద్ధి ఏమాత్రం మారలదని, చెప్పిన అబద్ధాలనే పదేపదే చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానిం చారు. జగన్మోహన్ రెడ్డి దుర్మార్గాలు, అరాచకాలు దోపిడి పాలనకు ప్రజలు 151సీట్లకు వాతపెట్టి 11సీట్లు ఇచ్చారని, ప్రజల తీర్పును గౌరవించకుండా సీఎం చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై పిల్లి శాపనార్థాలు పెడుతున్నా రని మండిపడ్డారు. పల్నాడులో తోట చంద్రయ్య పీకకోసి చంపారు, కంచర్ల జల్లయ్య ఇంటిపై దాడిచేసి చంపారు. బుద్ధావెంకన్న, బోండా ఉమాపై దాడి చేశారు. పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసి, అరాచకాలు సృష్టించి, పోలీసులపై దాడిచేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మంచివాడా? సౌమ్యుడా? అని నిలదీశారు. గత ఐదేళ్లలో జనం అనేక ఇబ్బందుల్లో ఉంటే ఏనాడు బయటకు రానీ జగన్... పిన్నెల్లి లాంటి నరరూప రాక్షసుడిని అరెస్టు చేస్తే మాత్రం ప్రత్యేక హెలీకాప్టర్లో నెల్లూరు జైలుకు వెళ్లి పరామర్శించడం దుర్మార్గమన్నారు. ఎన్నికల ఫలితాలొచ్చి నేటికి నెలరోజులు.. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండింటిని అమలు చేస్తూ సూపర్ సిక్స్ పథకాలను ఇస్తుంది. ఐదేళ్లుగా రాష్ట్రాన్ని రావణ కాష్టం చేసి పరదాలు కట్టుకొని తాడేపల్లి ప్యాలెస్ కు పరిమితమైన జగన్మోహన్ రెడ్డి ఈరోజు కూటమి ప్రజా పరిపాలన జరుగుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక తట్టుకోలేక ఏడుస్తూ పిల్లి శాపనార్థాలు పెడుతున్నాడు అని దేవినేని ఉమా మండిపడ్డారు. ఈవీఎంలు పగల గొట్టడాన్ని సమర్థిస్తూ మాట్లాడుతున్న జగన్.. మాటలపై ఎంత దిగజారుడు రాజకీ యాలో అర్ధమవుతుందన్నారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా లేకుండా జనం తీర్పు ఇచ్చినా జగన్ కు ఏమాత్రం సిగ్గులేకుండా పదేపదే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు.

## తెలుగు వారు ఉన్నంతకాలం రంగా చేసిన సేవలు మర్చిపోలేరు

**- గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



గుంటూరు (చైతన్యరథం): ప్రజల హృదయాల్లో నుంచి జన్మించిన వ్యక్తి వంగవీటి మోహన రంగా అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు. గుంటూరు 3బొమ్మల సెంటర్ (నగరం పాలెం) లో వంగవీటి మోహన రంగా జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి వంగవీటి రంగా విగ్రహానికి గళ్ళా మాధవి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా గళ్ళా మాధవి మాట్లాడుతూ... రంగా చని పోయి ఎన్నో సంవత్సరాలు అయినప్పటికీ... ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. తరాలు మారినా, యుగాలు మారినా ఎప్పటికీ మర్చిపోలేని వ్యక్తి రంగా మాత్రమేనని అన్నారు. పేద ప్రజల కోసం, ముఠా కార్మిక సంఘాల కోసం రంగా ఎనలేని కృషి చేశారని తెలిపారు. తెలుగువారు ఉన్నంతకాలం రంగా చేసిన సేవలు మర్చిపోలేనివన్నారు. కొంతమంది నాయకులు ఆస్తులు సంపాదించుకుంటారు కానీ, రంగా మాత్రం తెలుగు రాష్ట్రాల్లో ఉన్న పేద ప్రజల అభిమానాన్ని సంపాదించారన్నారు. ఈ కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర, గంటా పెద్దబ్బాయి, మౌలిక, అడపా మాణిక్యాలరావు, మేళం సైదయ్య, బొబ్బిలి రామారావు, లామ్ వర్ధన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల ఇక్కట్లను తొలగించండి

**- టీడీపీ ఎమ్మెల్యే నసీర్ ఆదేశం**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు ఎన్టీఆర్ బస్టాండ్ కు వచ్చే ప్రయాణికులకు అన్ని రకాల వసతులు కల్పించాలని, బస్టాండ్ బయట బస్సులు ఎక్కువసేపు నిలపకుండా, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. గురువారం తూర్పు నియోజకవర్గం నసీర్ కార్యాలయం నందు ఏపీఎస్ఆర్టీసీ గుంటూరు రీజనల్ మేనేజర్ రవికాంత్‌తో జరిపిన ప్రత్యేక సమావేశంలో ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రయాణికులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, ఆర్టీసీ బస్సులు షెడ్యూల్ టైం ప్రకారం నడపాలని ఎమ్మెల్యే నసీర్ కోరారు. విజయవాడ వైపు వెళ్ళు బస్సులు ఆగే బస్టాండ్ బయట, మార్కెట్ వెనుక పల్నాడు బస్టాండ్ వద్ద బస్సుల క్రమబద్ధీకరణ ఉండటం లేదని, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా క్రమబద్ధీకరణకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్టీసీకి ఆదాయాన్నిచ్చే వనరులైన ప్రయాణికుల సౌకర్యాల పట్ల శ్రద్ధ వహించాలని ఎమ్మెల్యే నసీర్ ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.

## దెయ్యాలు వేదాలు వల్లించినట్లు జగన్ తీరు

**- మండిపడ్డ పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్**



పల్నాడు (చైతన్యరథం): గడిచిన ఐదేళ్లుగా జగన్ అండ్ కో చేసిన పాపాలే వారిని ఇప్పుడు వెంటాడు తున్నా యని, అయినా ప్రతి విషయంలో టీడీపీ నేతలపై విమర్శలు చేయడం జగన్‌కు పరిపాటుగా మారిందని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ వ్యాఖ్యానించారు. ఎన్నికల వేళ పోలింగ్ రోజు ఈవీఎంలను బద్దలు కొట్టిన కేసులో శిక్ష అనుభవిస్తున్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నేరుగా జైలుకు వెళ్లి కలవడమే కాకుండా ముఖ్యమంత్రి చంద్రబాబుపై అడ్డగోలు ఆరోపణలు చేయడం దుర్మార్గమని అన్నారు. జగన్ తీరు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందని, ఇకనైనా మారకపోతే భవిష్యత్తులో జగన్‌కు 11 సీట్లు కూడా ప్రజలు ఇచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ఈ మేరకు గురువారం కొమ్మాలపాటి శ్రీధర్ మీడియాతో మాట్లాడుతూ... జగన్ రెడ్డి మరోసారి జైలుకు పోయే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఏ గూటి పక్షులు ఆ గూటికే చేరతాయని, ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత మొదటి యాత్ర పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని ఓదార్చడానికి యాత్ర చేపట్టారని ఎద్దేవా చేశారు. పిన్నెల్లి లాంటి రాక్షసుడిని జగన్ సౌమ్యుడిగా కీర్తించడం దుర్మార్గమన్నారు. ప్రతి విషయంలో టీడీపీపై ఆరోపణలు చేయడం జగన్ రెడ్డి మానుకోవాలని కొమ్మాలపాటి హితవు పలికారు.

## ఇంకా మారకపోతే ఈసారి 11 సీట్లు కూడా మిగలవు

**- పిన్నెల్లిని జగన్‌రెడ్డి వెనకేసుకు రావడం దుర్మార్గం**
**- ఎక్స్ వేదికగా మండిపడ్డ టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి ఇకనైన వాస్తవాలు గ్రహించి మారక పోతే... భవిష్యత్తులో ఆపార్టీ పూర్తిగా కనుమరుగు కావడం ఖాయమని టీడీపీ ఉత్తరాంధ్ర జిల్లాల టీడీపీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న హెచ్చ రించారు. జగన్‌రెడ్డి, తన అనుచరులు గడిచిన ఐదేళ్లుగా చేసింది హత్యలు, అరాచకాలు, అకృత్యాలేనని, ప్రజలకు చేసిన మేలు శూన్యమన్నారు. మాచర్లలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చేసిన విధ్వంసం ప్రపంచమంతా చూసిందని.. అలాంటి పిన్నెల్లిని జగన్ ప్రత్యేక హెలికాప్టర్‌లో వెళ్లి జైలులో పరామర్శించడం చూస్తుంటే ఇంతకంటే దిక్కుమాలిని చర్య ఇంకొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు. ఈ మేరకు జగన్ నెల్లూరు పర్యటనపై ఎక్స్ వేదికగా వెంకన్న స్పందించారు. పిన్నెల్లిపై చర్యలు తీసుకుంది ఎలక్షన్ కమిషన్ అని, ఓటమి ఫ్రస్టేషన్‌లో జగన్‌రెడ్డి ఏం మాట్లాడుతున్నాడో తనకే తెలియడంలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే పిన్నెల్లి విధ్వంసంపై ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకుని కేసులు పెట్టిందని, దాన్ని వక్రీకరించి నేడు టీడీపీ ప్రభుత్వంపై రుద్దేందుకు జగన్ ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. రాజ్యాంగాన్ని పిన్నెల్లి ధ్వంసం చేశారని, ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్‌లో చేసిన రచ్చను సమర్థిస్తూ పిన్నెల్లి అమాయకుడు అంటూ నేడు జగన్‌రెడ్డి సర్టిఫికేట్ ఇవ్వడం దారుణమన్నారు. ప్రజలు అన్నివేళలా మోసపోరని, ప్రజలు జగన్‌రెడ్డి మోసపు మాటలను ఇక నమ్మరని ఇంకా మారకపోతే ఈసారి 11 సీట్లు కూడా మిగలవు అని బుద్దా వెంకన్న వ్యాఖ్యానించారు.

# నీట్-యూజీ వ్యవహారంపై త్వరలోనే విచారణ

## - నీట్ ను రద్దు చేయవద్దని సుప్రీంకోర్టును ఆశ్రయించిన 56 మంది ర్యాంకర్లు

**ఢిల్లీ:** నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఏన్‌టీఏ ను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటీషన్లు దాఖలు కాగా...వీటన్నింటినీ జూలై 8న సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ జరపనుంది. "పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్‌యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలి" అని గుజరాత్‌కు చెందిన సిద్ధార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే లన నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు. నీట్‌యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు



అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటీషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటినీ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్డీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జూలై 8న విచారించనుంది.

# జార్ఖండ్ సీఎంగా హేమంత్ సోరెన్

## - ప్రమాణం చేయించిన గవర్నర్



**జార్ఖండ్ :** జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ గురువారం ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ సోరెన్‌తో ప్రమాణస్వీకారం చేయించారు. అంతకు ముందు అయనను కూటమి నేతలు లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నుకున్నారు. చంపై సోరెన్ బుధవారం సీఎం పదవికి రాజీనామా చేశారు. గవర్నర్‌ను కలిసి ఆయనకు రాజీనామా పత్రాన్ని అందజేశారు. ఆ తర్వాత హేమంత్ సోరెన్‌ను ప్రభుత్వ ఏర్పాటుకు గవర్నర్ ఆహ్వానించారు. సోరెన్ సీఎంగా ప్రమాణం ప్రమాణం చేయడం ఇది మూడోసారి. కేవలం సోరెన్ మాత్రమే ప్రమాణస్వీకారం చేయగా.. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగనున్నది.

ఆ తర్వాత మంత్రులు ప్రమాణస్వీకారం చేయనున్నారు. సీఎం పదవి నుంచి వైదొలిగిన చంపై సోరెన్ ఇకపై కోఆర్డినేషన్ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించారనున్నారు. నిన్న జరిగిన జార్ఖండ్ ముక్తి మోర్చా సమావేశం లో శాసనసభాపక్ష నేతగా హేమంత్ సోరెన్‌ను నియమించాలని నిర్ణయిం చారు. కాంగ్రెస్ జార?ండ్ ఇన్‌చార్జి గులాం అహ్మద్ మీర్‌తో పాటు రాష్ట్ర అధ్యక్షుడు రాజేష్ ఠాకూర్, హేమంత్ సోరెన్ సోదరుడు బసంత్ సోరెట్, భార్య కల్పనా సోరెన్ సమావేశానికి హాజరయ్యారు. భూ కుంభకోణం కేసులో దాదాపు ఐదునెలల తర్వాత మాజీ సీఎం హేమంత్ సోరెన్ జూన్ 28న జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో ఆయనకు కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈడీ కేసులో ఆయన జనవరి 31న అరెస్ట్ కాగా.. హేమంత్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు.

# హత్రాస్ తొక్కిసలాట కేసులో పోలీసుల కీలక చర్యలు

## - పలువురు వ్యక్తుల అరెస్ట్..
## - ప్రధాన నిర్వాహకుడిని పట్టుకుంటే లక్ష రివార్డు

**యూపీ :** ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం హత్రాస్ జిల్లా ఫుల్‌రయీ గ్రామంలో జరిగిన సత్సంగ్ తొక్కిసలాటలో 121మంది మృతికి కారణమైన సంఘటనకు సంబంధించి ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు ప్రకటించారు. ప్రధాన నిర్వాహకుడిని పట్టుకునేందుకు రూ.లక్ష రివార్డును ప్రకటించినట్లు అలీగఢ్ ఐజీ శలభ్ మాథుర్ తెలిపారు. నిందితులను గుర్తించి అరెస్టు చేసేందుకు ఎస్‌ఓజీ బృందాలను నియమించామన్నారు. అలాగే, సంఘటనా స్థలంలో లభించిన ఆధారాల మేరకు విచారణ చేస్తున్నట్లు తెలిపారు. బాబా పాద ధూళి తీసుకుంటే కష్టాలు తొలగిపోతాయని అరెస్టయిన వ్యక్తులు చెప్పారన్నారు. అరెస్టు అయిన వ్యక్తులంతా సేవలకు పని చేస్తున్నామని చెప్పారని అన్నారు. కమిటీకి అధ్యక్షుడు, సభ్యులు ఉన్నారని విచారణలో తెలిపారన్నారు. అవసరమైతే బాబాను ప్రశ్నిస్తామన్నారు. అప్పటి వరకు 121 మంది మృతి చెందారని.. మృతుల ఆచూకీ గుర్తించినట్లు తెలిపారు. పోస్టుమార్టం ప్రక్రియ సైతం పూర్తయ్యిందన్నారు. ఈ ఘటనపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు



మధుకర్‌ను పట్టుకునేందుకు రూ.లక్ష రివార్డును ప్రకటించామని.. త్వరలోనే నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయబోతున్నట్లు చెప్పారు ఈ ఘటనలో ఏదైనా కుట్ర ఉందా? అనే కోణంలోనూ విచారణ జరుపుతున్నట్లు ఐజీ పేర్కొన్నారు. జనాలు ఒకేసారి గుంపుగా రాగా.. నిర్వాహకులు అడ్డుకున్నారని.. ఆ తర్వాత ఒకేసారి బయటకు రావడంతో ప్రమాదం జరిగిందన్నారు. మహిళలు, పిల్లలు ఒకరిపై పడిపోయా రన్నారు. భోలే బాబా నేర చరిత్రకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తున్నామని ఐజీ వెల్లడించారు. అయితే, సత్సంగ్‌కు ఆయన పేరుతో కార్యక్రమానికి అనుమతి తీసుకోలేదని తెలిపారు.

# బ్రిడ్జి దాటాలంటే భయమేస్తోంది



## - 16 రోజుల్లో కూలిన 10వ వంతెన

**పాట్నా:** బీహార్‌లో వరుసగా వంతెనలు కూలిపోతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారంలో ఉన్న బీజేపీ నేత దీనిపై ఆందోళన వ్యక్తం చేశారు. బ్రిడ్జి దాటాలంటే భయమేస్తోందని అన్నారు. వంతెనలు కూలడంపై సీరియస్‌గా దర్యాప్తు జరుపాలని డిమాండ్ చేశారు. బీహార్‌లో గత 16 రోజుల్లో పది వంతెనలు కూలిపోయాయి. దీంతో సీఎం నితీశ్ కుమార్ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి.

కాగా, బీహార్‌లో వరుసగా వంతెనలు కూలడంపై ఆ రాష్ట్ర ప్రజలు, ప్రతిపక్ష పార్టీలతో పాటు బీజేపీ నేత డాక్టర్ నిఖిల్ ఆనంద్ ఆందోళన వ్యక్తం చేశారు. 'బీహార్‌లోని ఏదైనా ఫ్లైఓవర్ లేదా బ్రిడ్జి దాటాలంటే భయంగా ఉంది' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. పది రోజుల్లో ఆరుపైగా వంతెనలు కూలిపోవడంపై ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు. 'సీరియస్‌గా దర్యాప్తు, ఆడిటింగ్ అవసరం. నిర్మాణ సంస్థలను బాధ్యులుగా చేయాలి. వారిని బ్లాక్‌లిస్ట్‌లో పెట్టాలి. ఇంజినీర్లపై తప్పనిసరిగా కేసులు నమోదు చేయాలి' అని ఎక్స్ పోస్ట్‌లో డిమాండ్ చేశారు. మరోవైపు మాజీ జర్నలిస్టు అయిన డాక్టర్ నిఖిల్ ఆనంద్ 2015లో బీజేపీలో చేరారు. బీహార్‌లో పార్టీ అధికార ప్రతినిధిగా పనిచేసిన ఆయన ఇప్పుడు బీజేపీ ఓబీసీ మోర్చాలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు.

# ఏటా వాయు కాలుష్యంలో 33 వేల మంది మృతి

**ఢిల్లీ:** దేశంలోని 10 నగరాల్లో ఏటా వాయుకాలుష్యంతో దాదాపు 33వేల మరణాలు సంభవిస్తున్నాయని లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ నివేదిక వెల్లడించింది. స్వచ్ఛమైన వాయు ప్రమాణాలు, ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు సూచించిన ప్రతీ క్యూబిక్ మీటర్ గాలిలో 15 మైక్రోగ్రాముల కన్నా ఎక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. కాలుష్యం బారి నుంచి దేశ



పౌరులను రక్షించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాలు పాటించాలని ఆ నివేదిక సూచించింది. 10 నగరాల్లో పీఎం 2.5 ఎక్స్‌పోజర్, 2008-2019 మధ్య రోజూ వారీ మరణాల గణాంకాలతో డేటా రూపొందించారు. ప్రస్తుతం తక్కువ స్థాయి వాయు నాణ్యత దేశంలో రోజువారీ మరణాల రేటును పెంచుతోందని అధ్యయనం కనుగొంది. 10 నగరాలైన.. అహ్మదాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ, హైదరాబాద్, కోల్‌కతా, ముంబయి, పుణె, సిమ్లా, వారణాసిలో సంవత్సరానికి 33 వేల మరణాలు చోటు చేసుకుంటున్నాయని నివేదిక పేర్కొంది.

డబ్ల్యూహెచ్ఓ మార్గదర్శకాల కంటే ఎక్కువగా ఉన్న వాయుకాలుష్య స్థాయిలే ఇందుకు కారణమని తేల్చేసింది. ఆర్థిక రాజధాని ముంబయి, బెంగళూరు, కోల్‌కతా, చెన్నైల్లో వాయు కాలుష్యం అధికంగా లేదని చెప్పుతున్నప్పటికీ మరణాలు నమోదవుతున్నట్లు పేర్కొంది. ప్రభుత్వాలు జాతీయ వాయు నాణ్యత ప్రమాణాలను కఠినతరం చేయాలని సూచించింది. 2008-2019 మధ్య10 నగరాల్లో మొత్తం మరణాలలో 7.2 శాతం కాలుష్యం కారణంగా నమోదైన మరణాలుగా పేర్కొంది.

ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రత అధికంగా ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. అధిక మరణాలు ఇక్కడే సంభవిస్తున్నాయని నివేదించింది. ఇక్కడ ఏటా కాలుష్యం ప్రభావంతో 12 వేలకుపైగా మరణాలు సంభవిస్తున్నాయని వెల్లడించింది. ఆ తర్వాత స్థానాల్లో వారణాసి, ముంబయి, కోల్‌కతా, చెన్నై, బెంగళూర్ వంటి నగరాలు ఉన్నాయి.

సిమ్లాలో అత్యల్ప వాయు కాలుష్యం నమోదవుతున్నాయి. సస్టైనబుల్ ఫ్యూచర్స్ కోలాబరేటివ్, అశోకా యూనివర్సిటీ, సెంటర్ ఫర్ క్రానిక్ డిసీజ్ కంట్రోల్, స్వీడన్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, హార్వర్డ్, బోస్టన్ విశ్వవిద్యాలయాలు, ఇతర పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు.

# దేవభూమిని ముంచెత్తిన వర్షాలు

## - 100 రాహదారులు మూసివేత
## - నీటమునిగిన 10 అడుగుల -శివుని విగ్రహం

**దేహ్రాదూన్:** దేవభూమిగా పేరొందిన ఉత్తరాఖండ్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ప్రధాన నదులన్నీ ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తున్నాయి. చంపావత్, అల్మోరా, పిథోరగఢ్ , ఉధమ్‌సింగ్ నగర్‌తోపాటు కుమాన్ తదితర ప్రాంతాల్లో మరోవారంరోజుల పాటు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశముందని ఉత్తరాఖండ్ వాతావరణ శాఖ అధికారులు స్పష్టం చేశారు. దేహ్రాదూన్ , తేహ్రి , హరిద్వార్ తదితర నదీ పరివాహక ప్రాంతాల్లో ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఎడతెరిపిలేకుండా కురుస్తున్న వర్షాలతో గంగా , అలకనంద , భాగీరథీ, శారద, మందాకిని, కోసి నదుల్లో నీరు భారీగా ప్రవహిస్తోంది.ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఈ నదులను ఆనుకొని ఉన్న దాదాపు 100 రహదారులను అధికారులు మూసిశారు.

### నీట మునిగిన శివుడి విగ్రహం

గత 24 గంటల్లో అల్మోరాలోని చౌకుతియా ప్రాంతంలో 72.5 మి.మీ వర్షపాతం నమోదైంది. లోహఘట్‌లో 59 మి.మీ, చంపావత్‌లో 45 మి.మీ, కాశీపుర్‌లో 42 మి.మీ, హల్ద్వానీలో 31 మి.మీ వర్షపాతం నమోదైంది. అలకనంద నది ఉప్పొంగడంతో రుద్రప్రయాగ్ వద్ద నది ఒడ్డున ఏర్పాటుచేసిన 10 అడుగుల శివుడి విగ్రహం నీట మునిగింది. ఈనేపథ్యంలో అక్కడి వాతావరణ, విపత్తు



నిర్వహణ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయాలని ఆదేశించారు. నీటి ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున నదీతీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.